## ఆంధ్రప్రదేశ్ స్వరూప చిత్రణ

ఆంధ్రప్రదేశ్ 2.75 లక్షల చ.కి.మీ వైశాల్యంతో దేశంలో నాల్గవ అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 8.47 కోట్లు. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి హెచ్చుతగ్గుల ధోరణి కనబరచింది. జాతీయ స్థూల గృహోత్పత్తి (జీడీపీ)తో పోల్చితే ప్రస్తుత ధరలలో రాష్ట్ర జీఎస్‌డీపీ వార్షిక వృద్ధి తీరుతెన్నులు ఈ కింది విధంగా ఉన్నాయి :

| సంవత్సరం | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| భారత దేశపు జీడీపీ[1] (₹ కోట్లలో) | 53,03,567 | 61,08,903 | 72,66,967 | 83,53,495 | 94,61,013 |
| జీడీపీ వృద్ధిరేటు (శాతం) | 15.75 | 15.18 | 18.96 | 14.95 | 13.26 |
| రాష్ట్ర జీఎస్‌డీపీ[2] (₹ కోట్లలో) | 4,26,765 | 4,76,835 (టీఆర్ఈ) | 5,70,992 (ఎస్ఆర్ఈ) | 6,55,181 (ఎఫ్ఆర్ఈ) | 7,45,782 (పీఈ) |
| జీఎస్‌డీపీ వృద్ధిరేటు (శాతం) | 16.98 | 11.73 | 19.75 | 14.74 | 13.83 |

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సామాజిక-ఆర్థిక సూచికలను ***అనుబంధం 1.1*** వివరిస్తుంది. గత పది సంవత్సరాల కాలంలో (2003-2013) రాష్ట్ర జనాభా 9.50 శాతం పెరగగా సాధారణ వర్గం రాష్ట్రాలలో జనాభా పెరుగుదల రేటు 13.22 శాతం ఉన్నది. ఈ దశాబ్దంలో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం కాంపౌండ్ వార్షిక వృద్ధిరేటు (15.18 శాతం) సాధారణ వర్గం రాష్ట్రాల[3] రేటు (14.94 శాతం) కన్నా ఎక్కువగా ఉన్నది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా (9.20 శాతం), శిశు మరణాల రేటు (వెయ్యి సజీవ జననాలకు 41), జీవన పరిమాణం (64.4 సంవత్సరాలు) వంటి కీలకమైన సామాజిక-ఆర్థిక పరామితులు ***అనుబంధం 1.1*** లో వివరించినట్లు అఖిల భారత సగటుకన్నా మెరుగ్గా ఉన్నాయి. గిని[4] కో-ఎఫిషియెంట్‌లో ప్రతిబింబించిన విధంగా ఆదాయ పంపిణీలో అసమానతకూడా జాతీయ సగటుకన్నా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో (0.28) కొంచెం తక్కువగా ఉన్నది. కానీ, ఇది పట్టణ ప్రాంతాలలో (0.38) జాతీయ సగటుకు ఇంచుమించు సమంగా ఉన్నది.

## 1.1 పరిచయం

ఈ అధ్యాయంలో, ప్రస్తుత సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక స్థితిగతుల సమగ్ర స్వరూపంతోపాటు, గత ఐదేళ్ళలోని సమగ్ర ధోరణుల నేపథ్యంలో గత ఏడాదితో పోలిస్తే ప్రధాన ద్రవ్య మొత్తాల్లోని కీలక మార్పులపై విశ్లేషణలున్నాయి. ఆర్థిక పద్దులు, ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న సమాచారం ఆధారంగా ఈ విశ్లేషణ చేయడం జరిగింది. ప్రభుత్వ పద్దుల ఆకృతి, ఆర్థిక పద్దుల రూపురేఖలు ***అనుబంధం 1.2*** లో ఉన్నాయి.

## 1.2 ఈ సంవత్సరపు ద్రవ్య లావాదేవీల సంక్షిప్త వివరణ

గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ద్రవ్య లావాదేవీల సంక్షిప్త వివరాలను **పట్టిక 1.1** లోనూ, ప్రస్తుత సంవత్సరపు రాబడులు, చెల్లింపులనూ, సమగ్ర ద్రవ్య స్థితినీ ***అనుబంధం 1.3*** లోనూ ఇవ్వడం జరిగింది.

---

1 గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వశాఖ ఇచ్చిన జీడీపీ సమాచారం (2013 ఆగస్టు)

2 జీఎస్‌డీపీ వివరాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక-గణాంకశాఖ నుంచి సేకరించినవి. పీఈ: తొలి అంచనాలు; ఎఫ్ఆర్ఈ: మొదటిసారి సవరించిన అంచనాలు; ఎస్ఆర్ఈ: మలిసారి సవరించిన అంచనాలు; టీఆర్ఈ: మూడవసారి సవరించిన అంచనాలు

3 ప్రత్యేక వర్గం రాష్ట్రాలుగా పేర్కొన్న 11 రాష్ట్రాలు (అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, జమ్ము-కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్) కాకుండా మిగతా రాష్ట్రాలు

4 ఇది ఆర్థిక అసమానతలకు కొలమానం. సున్నా పరిపూర్ణ సమానతనూ, ఒకటి పరిపూర్ణ అసమానతనూ సూచిస్తాయి

### పట్టిక 1.1 ద్రవ్య నిల్వల సంక్షిప్త వివరాలు

(₹ కోట్లలో)

| రాబడులు | | | చెల్లింపులు | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | 2011-12 | 2012-13 | | 2011-12 | 2012-13 | | |
| | మొత్తం | మొత్తం | | మొత్తం | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
| విభాగం-ఎ-రెవెన్యూ | | | | | | | |
| రెవెన్యూ రాబడులు | **93,554** | **1,03,830** | రెవెన్యూ వ్యయం | **90,415** | **77,461** | **25,241** | **1,02,702** |
| *పన్నుల నుండి రాబడి* | *53,284* | *59,875* | *సాధారణ సేవలు* | *29,874* | *33,007* | *57* | *33,064* |
| *పన్నులు కాని రాబడి* | *11,694* | *15,999* | *సాంఘిక సేవలు* | *38,017* | *23,150* | *18,455* | *41,605* |
| *కేంద్ర పన్నులు/ సుంకాలలో వాటా* | *17,751* | *20,271* | *ఆర్థిక సేవలు* | *22,309* | *21,146* | *6,729* | *27,875* |
| *కేంద్ర ప్రభుత్వ గ్రాంటులు* | *10,825* | *7,685* | *సహాయక గ్రాంటులు, విరాళాలు* | *215* | *158* | — | *158* |
| విభాగం-బి-క్యాపిటల్, ఇతరాలు | | | | | | | |
| వివిధ క్యాపిటల్ రాబడులు | — | — | క్యాపిటల్ పరివ్యయం | 13,722 | 12 | 15,137 | 15,149 |
| లోన్లు, అడ్వాన్సుల వసూళ్ళు | 164* | 426 | ఇచ్చిన లోన్లు, అడ్వాన్సులు | 4,983 | 89 | 3,824 | 3,913 |
| ప్రజా ఋణాల రాబడి | 19,450 | 23,311 | ప్రజాఋణం తిరిగి చెల్లింపు | 6,761 | — | 7,677 | 7,677 |
| ఆకస్మిక ఖర్చుల నిధి | 2 | — | ఆకస్మిక ఖర్చుల నిధి | — | 2 | — | 2 |
| ప్రజా పద్దులోకి రాబడి | 86,051 | 94,917 | ప్రజా పద్దునుండి చెల్లింపులు | 82,848 | — | 93,201 | 93,201 |
| ప్రారంభ నగదు నిల్వ | 8,830 | 9,322 | ముగింపు నగదు నిల్వ | 9,322 | — | 9,162 | 9,162[5] |
| మొత్తం | **2,08,051** | **2,31,806** | మొత్తం | **2,08,051** | **77,564** | **1,54,242** | **2,31,806** |

*మూలం : ఆర్థిక పద్దులు; * బ్యాలెన్సింగ్ కోసం ₹ 164.92 కోట్లను ₹ 164 కోట్లుగా సవరించడమైంది*

నిరుటితో పోలిస్తే రాష్ట్ర ఆర్థిక స్థితిలో 2012-13 లో వచ్చిన గణనీయమైన మార్పులు ఈ కింది విధంగా ఉన్నాయి :

**రెవెన్యూ రాబడులు**
- 10.98 శాతం పెరిగాయి
- సొంత పన్నుల ఆదాయం 12.37 శాతం పెరిగింది

**రెవెన్యూ ఖర్చు**
- 13.59 శాతం పెరిగింది
- ప్రణాళికా వ్యయం 6.66 శాతం పెరిగింది
- ప్రణాళికేతర వ్యయం 16.04 శాతం పెరిగింది

**క్యాపిటల్ ఖర్చు**
- 10.40 శాతం పెరిగింది

**లోన్లు, అడ్వాన్సులు**
- వసూళ్ళు 160 శాతం పెరిగాయి
- చెల్లింపులు 21.47 శాతం తగ్గాయి

**ప్రజా ఋణం**
- రాబడులు 19.85 శాతం పెరిగాయి
- తిరిగి చెల్లించిన మొత్తాలు 13.55 శాతం పెరిగాయి

**నగదు నిల్వ**
- 1.72 శాతం తగ్గింది


*రాష్ట్ర ప్రభుత్వం 2012-13 లో వరుసగా ఏడవ సంవత్సరం రెవెన్యూ మిగులును సాధించింది. ద్రవ్య లోటు 2011-12 సంవత్సరం జీఎస్‌డీపీ లో 2.27 శాతం ఉండగా అది ఈ సంవత్సరం (₹17,508 కోట్లు) 2.35 శాతానికి పెరిగింది. అయితే ఇది ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం, ఇంకా 13వ ఆర్థిక సంఘం సూచించిన 3 శాతం పరిమితిలోనే ఉంది.*

[5] వివరాలకు పేరా 1.11.5, పట్టిక 1.21 చూడండి. నగదు నిల్వ మదుపు ఖాతా, ఇతర నగదు నిల్వలు, పెట్టుబడులు, రిజర్వు బ్యాంకు, తదితర బ్యాంకులలోని నగదు నిల్వలు కూడా ఇందులో ఉంటాయి

## 1.3 బడ్జెట్ అంచనాలు, వాస్తవ విలువలు

కీలకమైన ద్రవ్యపరామితులకు సంబంధించి బడ్జెట్ అంచనాలు, వాస్తవ విలువలను ***చార్టు 1.1*** లోనూ, ***అనుబంధం 1.4*** లోనూ ఇవ్వడమైంది.

**చార్టు 1.1 : బడ్జెట్ అంచనాలు, వాస్తవ విలువలు**




కొన్ని ఖర్చుల విషయంలో బడ్జెట్ అంచనాలకు, వాస్తవ విలువలకు మధ్య గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నాయి. బడ్జెట్ అంచనాలను మించి 25 శాతం పైగా అధిక వ్యయం జరిగిన వాటిలో సచివాలయ ఆర్థిక సేవలు (32.50 శాతం) ఉండగా, 25 శాతం పైగా మిగుళ్ళు ఏర్పడిన వాటిలో పట్టణాభివృద్ధి (49.34 శాతం), గ్రామీణాభివృద్ధి (36.34 శాతం), జిల్లా పరిపాలన (27.78 శాతం), అడవులు, వన్య ప్రాణులు (26.52 శాతం) ఉన్నాయి.

*మూలం : సంక్షిప్త బడ్జెట్, 2012-13 సంవత్సర ఆర్థిక పద్దులు*

రెవెన్యూ వ్యయం బడ్జెట్ అంచనాలకంటే 8.58 శాతం తక్కువగా నమోదయింది. క్యాపిటల్ వ్యయంలో 24.15 శాతం తగ్గింది. రెవెన్యూ వసూళ్ళు అంచనాలకంటే 11.09 శాతం తగ్గాయి. బడ్జెట్ అంచనాల కంటే ద్రవ్యలోటు 12.50 శాతం, ప్రాథమిక లోటు 24.89 శాతం తక్కువగా నమోదయ్యాయి. రెవెన్యూ మిగులు అంచనాలకన్నా 74.62 శాతం తగ్గింది.

## 1.4 ద్రవ్య సంస్కరణల పథం

పన్నెండవ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 'ద్రవ్య బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (ఎఫ్ఆర్‌బీఎమ్) చట్టం - 2005' అనే చట్టాన్ని చేసింది. ఈ చట్టానికి 2011 లో సవరణ కూడా చేసింది. ఈ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 2012-13 సంవత్సరంలో తన మొత్తం బకాయిలను జీఎస్‌డీపీలో 28.9 శాతానికి పరిమితం చేసుకున్నది. 2011లో సవరించిన ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం - 2005 సారాంశం ***అనుబంధం 1.5***లో ఉన్నది. కొత్త ఢిల్లీలోని కేంద్రీయ గణాంక కార్యాలయం కొత్తగా ప్రవేశపెట్టిన జాతీయ గణక గణాంకాల పరంపర ఆధారంగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) లెక్కింపుకు ప్రాతిపదిక సంవత్సరాన్ని 1999-2000 నుంచి 2004-05కు మార్చడం జరిగింది. ఫలితంగా, 2008-13 మధ్యగల ఐదేళ్ళ కాలానికి వర్తమాన ధరల ప్రకారం జీఎస్‌డీపీ లెక్కింపులోనూ, దాని మీద వ్యాఖ్యలలోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. ద్రవ్య చరాంశాలకు సంబంధించిన ప్రధాన లక్ష్యాలు పట్టిక **1.2**లో వివరించటం జరిగింది.

**పట్టిక 1.2: ద్రవ్య చరాంశాలకు లక్ష్యాలు/అంచనాలు**

| ద్రవ్య చరాంశాలు | 2012-13 | | | | |
|---|---|---|---|---|---|
| | రాష్ట్రానికి 13వ ఆర్థిక సంఘం నిర్దేశించిన లక్ష్యాలు | ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో సూచించిన లక్ష్యాలు | బడ్జెట్‌లో పేర్కొన్న లక్ష్యాలు | ఎమ్ఇఎఫ్ఎస్[6] లోని అంచనాలు | వాస్తవ విలువలు |
| రెవెన్యూ లోటు (₹ కోట్లలో) | 0 | 0 | 0 | 0 | 0 |
| ద్రవ్యలోటు/జీఎస్‌డీపీ (శాతం) | 3.0 | 3.0 | 2.5 | 2.86 | 2.35 |
| జీఎస్‌డీపీతో మొత్తం బకాయిల నిష్పత్తి (శాతం) | 28.90 | 28.90 | స.లే. | 21.16 | 25.69 |


*స.లే. : సమాచారం లేదు*

## 1.5 రాష్ట్ర వనరులు

### 1.5.1 వార్షిక ఆర్థిక పద్దుల ప్రకారం రాష్ట్ర వనరులు

రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ, క్యాపిటల్ అనే రెండు రకాల వనరుల ద్వారా రాబడులు సమకూరుతాయి. రెవెన్యూ రాబడులలో పన్నుల వసూళ్ళు, పన్నులు కాని రాబడులు, కేంద్ర పన్నులు - సుంకాల్లో రాష్ట్రానికి వచ్చే వాటా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయక గ్రాంట్లు ఉంటాయి. క్యాపిటల్ రాబడుల్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చే మొత్తాలు, లోన్లు, అడ్వాన్సుల రికవరీలు, అంతర్గత అప్పుల ద్వారా పొందిన మొత్తాలు (మార్కెట్ లోన్లు, ఆర్థిక సంస్థలు, వాణిజ్య బ్యాంకుల నుండి తీసుకున్న అప్పులు), భారత ప్రభుత్వం ఇచ్చిన లోన్లు, అడ్వాన్సులు, ప్రజాపద్దులోకి వచ్చే మొత్తాల వంటి క్యాపిటల్ స్వభావం కలిగిన పలురకాల రాబడులు ఉంటాయి.


రాష్ట్ర వనరుల అంశాలు, ఉప అంశాల కూర్పును కింది చిత్రంలో చూపడమైంది:




[6] స్థూల ఆర్థిక నమూనా ప్రకటన


2012-13 సంవత్సరంలో రాష్ట్రం మొత్తం వనరులు ₹ 1,29,283 కోట్లు. ఇందులో రెవెన్యూ రాబడులు ₹ 1,03,830 కోట్లు కాగా ఇది మొత్తం వనరులలో 80.31 శాతం ఉంటుంది. మొత్తం వనరుల్లో క్యాపిటల్ రాబడులు (₹ 23,737 కోట్లు) 18.36 శాతం గానూ, ప్రజాపద్దు రాబడులు (₹ 1,716 కోట్లు) 1.33 శాతంగానూ ఉన్నాయి. 2008-13 సంవత్సరాలలో మొత్తం రాబడులలోని వివిధ అంశాల సరళిని (ప్రజాపద్దు మొత్తం రాబడుల ఆధారంగా) చార్టు 1.2 తెలియజేస్తుంది. ఈ ఏడాది రాష్ట్రం మొత్తం రాబడుల కూర్పును (ప్రజాపద్దు మొత్తం రాబడుల ఆధారంగా) చార్టు 1.3లో చూపడమైంది.

**చార్టు 1.2 : రాబడుల ధోరణి**




మూలం : ఆర్థిక పద్దులు

**చార్టు 1.3 : 2012-13 లో రాబడుల కూర్పు (₹ కోట్లలో)**





మూలం : ఆర్థిక పద్దులు 2012-13

*చార్టు 1.2, 1.3లలోని అంకెలు ప్రజాపద్దు కింది స్థూల రాబడులను సూచిస్తాయి*

## 1.6 రెవెన్యూ రాబడులు


2008-13 సంవత్సరాల మధ్యగల ఐదేళ్ళ కాలంలో రెవెన్యూ రాబడుల సరళి, కూర్పులను *అనుబంధం 1.6*లో ఇవ్వడమైంది. వీటిని చార్టులు **1.4, 1.5** లలో కూడా చూపడం జరిగింది :

**చార్టు 1.4 : రెవెన్యూ రాబడుల సరళి**




మూలం : ఆర్థిక పద్దులు

**చార్టు 1.5 : రెవెన్యూ రాబడుల కూర్పు**




మూలం : ఆర్థిక పద్దులు

పట్టిక **1.4**లోని వివరాలను చూస్తే, గత ఐదేళ్ళ కాలంలో రెవెన్యూ రాబడుల వృద్ధి హెచ్చుతగ్గులకు లోనయిందని తెలుస్తోంది. ఈ ఏడాది రాబడుల వృద్ధి రేటు (10.98 శాతం) 2011-12 లోని 15.50 శాతం కంటే చాలా తక్కువగా ఉన్నది. పేరా 1.6.3 లో వివరించినట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయక గ్రాంట్లు తక్కువగా రావటమే ఇందుకు ప్రధాన కారణం. ఈ సంవత్సరపు రెవెన్యూ రాబడులు (₹ 1,03,830 కోట్లు) స్థూల ఆర్థిక నమూనా ప్రకటన (ఎమ్ఈఎఫ్ఎస్)

అంచనాల (₹ 1,09,501 కోట్లు) కంటే ₹ 5,671 కోట్లు (5.18 శాతం) తక్కువగా ఉన్నాయి. 13వ ఆర్థిక సంఘం, ఇంకా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అంచనాలతో పోలుస్తూ 2012-13 లో వాస్తవంగా వచ్చిన పన్నుల రాబడి, పన్నులు కాని రాబడి ఈ దిగువ **పట్టిక 1.3** లో ఇవ్వడమైంది :

**పట్టిక 1.3: రెవెన్యూ రాబడులు - అంచనాలు**

(₹ కోట్లలో)

| | 13వ ఆర్థిక సంఘం అంచనాలు | ఎమ్ఈఎఫ్ఎస్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అంచనాలు | వాస్తవంగా వచ్చిన రాబడి |
|---|---|---|---|
| పన్నుల రాబడి | 60,118 | 62,572 | 59,875 |
| పన్నులు కానిరాబడి | 7,713 | 12,864 | 15,999 |

*మూలం : 13వ ఆర్థిక సంఘం సిఫార్సులు; రాష్ట్ర ఆర్థిక పద్దులు 2012-13; ఇంకా 2012-13 లో శాసనసభ ముందుంచిన ఎమ్ఈఎఫ్ఎస్*

పన్నుల రాబడి రాష్ట్ర ప్రభుత్వం అంచనాల కంటే, 13వ ఆర్థిక సంఘం ఆశించినదాని కంటే కూడా తక్కువగా వచ్చింది. పన్నులు కాని రాబడి మాత్రం 13వ ఆర్థిక సంఘం, ఇంకా రాష్ట్ర ప్రభుత్వం వేసిన అంచనాలకు మించి వచ్చింది. ప్రస్తుత సంవత్సరం పన్నులుకాని రాబడిలో వడ్డీ రూపేణా వచ్చిన మొత్తం ₹ 9,626 కోట్లు కాగా ఇందులో ₹ 7,666 కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించినది. పద్దులలో సర్దుబాటు ద్వారా వచ్చినది కాబట్టి, ఇది అవాస్తవికమైన రాబడి.

*నీటిపారుదల, విద్యుత్తు ప్రాజెక్టులలో వడ్డీలకు సంబంధించి ఎదురుబదురు పద్దులు దక్షిణాది రాష్ట్రాలలో సర్వ సాధారణమేననీ ఆదాయానికీ, వ్యయానికీ అంతే మొత్తాన్ని పద్దులలో సర్దుబాటుగా చూపడం జరుగుతుందనీ ప్రభుత్వం తెలిపింది (2013 డిశంబరు).*

**పట్టిక 1.4** లో వివరించినట్లు 2012-13 సంవత్సరంలో రెవెన్యూ రాబడులు జీఎస్‌డీపీలో 13.92 శాతం ఉన్నాయి.

**పట్టిక 1.4 : జీఎస్‌డీపీతో సాపేక్షికంగా రెవెన్యూ రాబడుల సరళి**

| | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| రెవెన్యూ రాబడులు (₹ కోట్లలో) | 62,858 | 64,678 | 80,996 | 93,554 | 1,03,830 |
| రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు[7] (శాతం) | 16.10 | 2.90 | 25.23 | 15.50 | 10.98 |
| రెవెన్యూ రాబడులు/జీఎస్‌డీపీ (శాతం) | 14.73 | 13.56 | 14.19 | 14.28 | 13.92 |
| **చలనగుణం నిష్పత్తులు**[8] | | | | | |
| జీఎస్‌డీపీ తో పోలిస్తే రెవెన్యూ చలనగుణం | 0.95 | 0.25 | 1.28 | 1.05 | 0.79 |
| జీఎస్‌డీపీ తో పోలిస్తే రాష్ట్ర సొంత పన్నుల చలనగుణం | 0.93 | 0.46 | 1.43 | 1.22 | 0.89 |

*మూలం : ఆర్థిక పద్దులు*

### 1.6.1 రాష్ట్ర సొంత వనరులు

ఆర్థిక సంఘం సిఫార్సులు, ప్రణాళికా పథకాలకు కేంద్రం ఇచ్చే సాయం మొదలైన వాటి ఆధారంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా, సహాయక గ్రాంట్లను నిర్ణయిస్తారు. కాబట్టి వనరుల సమీకరణలో రాష్ట్రం పని తీరును అంచనా వేసేందుకు రాష్ట్రం సొంత వనరులను (అంటే సొంత పన్నుల వసూళ్ళు, పన్నులు కాని ఇతర రాబడులను) పరిగణిస్తారు.

---

[7] పారిభాషిక పదకోశం చూడండి

[8] పారిభాషిక పదకోశం చూడండి

### 1.6.1.1 సొంత పన్నుల నుండి రాబడి

అమ్మకం, వర్తకం మీద పన్ను (16.63 శాతం), స్టాంపుడ్యూటీ, నమోదు రుసుము (16.64 శాతం), వాహనాలపై పన్ను (12.39 శాతం) పెరిగి రాష్ట్ర అబ్కారీ (ఐదు శాతం) తగ్గటం వలన ప్రస్తుత సంవత్సరం సొంత పన్నుల రాబడి వృద్ధిరేటు గత ఏడాదికంటే నికరంగా 12.37 శాతం పెరిగింది. ఆవివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**పట్టిక 1.5: రాష్ట్ర సొంతపన్నుల రాబడిలోని అంశాలు**

**(₹ కోట్లలో)**

| రెవెన్యూ పద్దు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 | గత సంవత్సరం మీద పెరుగుదల శాతం |
|---|---|---|---|---|---|---|
| అమ్మకాలు, వర్తకం, మొదలైన వాటిపై పన్నులు | 21,852 | 23,640 | 29,145 | 34,910 | 40,715 | 16.63 |
| రాష్ట్ర అబ్కారీ | 5,752 | 5,849 | 8,265 | 9,612 | 9,129 | -5.02 |
| వాహనాలమీద పన్నులు | 1,801 | 1,995 | 2,626 | 2,987 | 3,357 | 12.39 |
| స్టాంపు డ్యూటీ, నమోదు రుసుములు | 2,931 | 2,639 | 3,834 | 4,385 | 5,115 | 16.64 |
| భూమి శిస్తు | 130 | 222 | 171 | 141 | 62 | -56.03 |
| సరుకులు, ప్రయాణికులపై రవాణా పన్నులు | 16 | 10 | 9 | 12 | 12 | 0 |
| ఇతర పన్నులు[9] | 876 | 821 | 1,089 | 1,237 | 1,485 | 20.04 |
| **మొత్తం** | **33,358** | **35,176** | **45,139** | **53,284** | **59,875** | **12.37** |

*మూలం : ఆర్థిక పద్దులు*

త్రైమాసిక పన్ను వసూళ్ళు చేపట్టడం, ఇంకా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆదాయంలోని పెరుగుదల వలన వాహనాలపై పన్ను రూపేణా ఆదాయం పెరిగిందని చెప్పారు. గత సంవత్సరం మీద ఐదు శాతం తగ్గినాకానీ రాష్ట్ర అబ్కారీ ఆదాయం ఇటీవలి సంవత్సరాలలో పెరుగుదల ధోరణి కనబరచింది. పన్నుల విధానంలోని మార్పులు, ఏ4 దుకాణాలను వేలం విధానం బదులు నిర్ణీత లైసెన్సింగ్ విధానంలో ఇవ్వటం ద్వారా గరిష్ఠ చిల్లర ధరను కచ్చితంగా అమలుపరచి మద్య విక్రయ పరిమాణం పెంచగలగటం వలన ఇది సాధ్యపడిందని చెప్పారు.

పన్నుల వసూళ్ళలో మెరుగైన కార్యకుశలత సాధించే దిశగా వాణిజ్య పన్నుల శాఖ చర్యలు ఆరంభించిందని ప్రభుత్వం 2012-13 సంవత్సర బడ్జెట్ ప్రవేశపెడుతూ ప్రకటించింది. ఐతే, అమ్మకం పన్నులు ₹ 45,000 కోట్లు వసూలు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించగా ఇందులో ₹ 4,285 కోట్లు వసూలు కాలేదు. ఈ సంవత్సరం భూమి శిస్తు సుంకం వసూళ్ళను (₹ 95.47 కోట్లు) భారీ నీటి పారుదలకు బదిలీ చేయటంవలన భూమి శిస్తు ఆదాయం తగ్గింది.

### 1.6.1.2 పన్నులుకాని రాబడులు

గత ఐదేళ్ళలో (2008-13) పన్నులుకాని ఇతర రాబడులు మొత్తం రెవెన్యూ రాబడులలో 12 నుంచి 15 శాతం మధ్య ఉన్నాయి. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఇవి ₹ 4,305 కోట్ల మేర (37 శాతం) పెరిగాయి. ఈ పెరుగుదలకు ప్రధాన కారణం శాఖాపరంగా నిర్వహించే ప్రభుత్వరంగ వాణిజ్య సంస్థల నుండి పద్దులలో సర్దుబాటుగా వచ్చే (అవాస్తవిక) వడ్డీల వసూళ్ళు (₹ 3,347 కోట్లు), లోహేతర గనుల పరిశ్రమలు (₹ 434 కోట్లు), ఇంకా విద్య, క్రీడలు, కళలు, సాంస్కృతిక రంగాలు (₹ 521 కోట్లు). అయితే, ఇది వరకే చెప్పినట్లు పన్నులుకాని రాబడిలో 48 శాతం సాగునీటి ప్రాజెక్టుల నుండి వచ్చిన అవాస్తవిక వడ్డీల వసూళ్ళు మాత్రమే.

[9] ఇతర పన్నులలో ముఖ్యంగా వ్యవసాయేతర స్థిరాస్తుల పై పన్నులు, విద్యుత్తు మరియు వ్యవసాయ సంబంధ ఆదాయం మీద పన్నులు, సుంకాలు ఉన్నాయి

పట్టిక 1.6: పన్నులుకాని రాబడులలో పెరుగుదల

(₹ కోట్లలో)

| రెవెన్యూ పద్దు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 | గత సంవత్సరం మీద పెరుగుదల శాతం |
|---|---|---|---|---|---|---|
| వడ్డీ వసూళ్ళు | 3,487 | 4,852 | 5,774 | 6,279 | 9,626 | 53.30 |
| డివిడెండ్లు, లాభాలు | 19 | 23 | 39 | 52 | 64 | 23.08 |
| పన్నులుకాని మరికొన్ని రాబడులు | 6,177 | 2,929 | 4,906 | 5,363 | 6,309 | 17.64 |
| **మొత్తం** | **9,683** | **7,804** | **10,719** | **11,694** | **15,999** | **36.81** |

*మూలం : ఆర్థిక పద్దులు*

అంతే కాకుండా, ఈ సంవత్సరం సర్వ శిక్షా అభియాన్ (రాజీవ్ విద్యా మిషన్) కింద ₹ 876 కోట్లు, ఇంకా రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎమ్ఎస్ఏ) కింద ₹ 142 కోట్లు (మొత్తం కలిపి ₹ 1,018 కోట్లు) సంబంధిత ప్రాజెక్టు అధికారి ప్రధాన పద్దు 0202కు రెవెన్యూ వసూళ్ళుగా చలానుల ద్వారా జమ చేశారు. ఇవి ఉపాధ్యాయుల జీతాల రీఇంబర్స్‌మెంట్‌కు సంబంధించనవి. వీటిని ఖర్చులో మినహాయించి చూపించాల్సి ఉన్నది. పైవిధంగా చేయటం వలన రెవెన్యూ రాబడులు, రెవెన్యూ వ్యయం రెండూ ₹ 1,018[10] కోట్లమేర ఎక్కువ చేసి చూపించినట్లయింది.

### 1.6.2 పన్నుల వసూళ్ళపై వ్యయం

రాష్ట్ర పన్నులలో ప్రధానమైనవాటి వసూళ్ళకు అవుతున్న వ్యయం ఈ క్రింది విధంగా ఉన్నది.

పట్టిక 1.7: పన్నుల వసూళ్ళపై వ్యయం

(₹ కోట్లలో)

| రెవెన్యూ పద్దు | సంవత్సరం | మొత్తం వసూళ్ళు | వసూళ్ళపై వ్యయం | వ్యయం శాతం | అఖిల భారత సగటు (%) |
|---|---|---|---|---|---|
| అమ్మకాలు, వర్తకం, మొదలైన వాటిపై పన్నులు | 2010-11 | 29,145 | 262 | 0.90 | 0.75 |
| | 2011-12 | 34,910 | 283 | 0.81 | 0.83 |
| | 2012-13* | 40,715 | 317 | 0.78 | – |
| రాష్ట్ర అబ్కారీ | 2010-11 | 8,265 | 234 | 2.83 | 3.05 |
| | 2011-12 | 9,612 | 264 | 2.75 | 2.98 |
| | 2012-13* | 9,129 | 288 | 3.15 | – |
| వాహనాలపై పన్నులు | 2010-11 | 2,626 | 85 | 3.24 | 3.71 |
| | 2011-12 | 2,986 | 100 | 3.35 | 2.96 |
| | 2012-13* | 3,357 | 111 | 3.31 | – |
| స్టాంపు డ్యూటీ, నమోదు రుసుము | 2010-11 | 3,834 | 95 | 2.48 | 1.60 |
| | 2011-12 | 4,385 | 102 | 2.33 | 1.89 |
| | 2012-13* | 5,115 | 141 | 2.76 | – |

*మూలం : ఆర్థిక పద్దులు*

**గమనిక : 2012-13 సంవత్సరానికి అఖిల భారత సగటు వివరాలు ఇంకా అందలేదు*

వసూళ్ళపై వ్యయం గత మూడేళ్ళుగా హెచ్చుతగ్గులకు లోనవుతోంది. వివిధ పన్నుల విషయంలో వేరువేరు ధోరణులు కన్పిస్తున్నాయి.

### 1.6.3 కేంద్ర పన్నుల నుండి వచ్చిన వాటా

కేంద్ర పన్నుల్లో వాటాగా వచ్చిన మొత్తాలు 2011-12 సంవత్సరంలో ₹ 17,751 కోట్లు కాగా 2012-13లో ఇవి 14.20 శాతం పెరిగి ₹ 20,271 కోట్లకు చేరాయి. సేవాపన్నుల నికర వసూళ్ళ వాటాలో 39.71 శాతం పెరుగుదల, కార్పోరేషన్ పన్నుకాక ఇతర ఆదాయం పన్నుల వసూళ్ళలో 22.83 శాతం పెరుగుదల ఇందుకు ప్రధాన కారణం.

[10] ఆర్థిక పద్దులలో ఆయా నివేదికలలో ఫుట్ నోట్‌లుగా ఇచ్చారు

### 1.6.3.1 భారత ప్రభుత్వం నుండి సహాయకగ్రాంట్లు

2008-13 సంవత్సరాలలో భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు, వాటి కూర్పు ఈ కింది విధంగా ఉన్నాయి.

**పట్టిక 1.8: భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు**

(₹ కోట్లలో)

| గ్రాంటు వివరాలు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| ప్రణాళికేతర గ్రాంట్లు | 2,224 | 3,275 | 4,183 | 3,499 | 784 |
| రాష్ట్ర ప్రణాళికా పథకాలకు గ్రాంట్లు | 4,039 | 4,254 | 3,318 | 3,957 | 3,223 |
| కేంద్ర ప్రణాళికా పథకాలకు గ్రాంట్లు | 129 | 132 | 60 | 100 | 219 |
| కేంద్ర ప్రాయోజిత పథకాలకు గ్రాంట్లు | 1,623 | 1,897 | 2,339 | 3,269 | 3,459 |
| ప్రత్యేక ప్రణాళికా పథకాలకు గ్రాంట్లు | — | — | — | — | — |
| మొత్తం | 8,015 | 9,558 | 9,900 | 10,825 | 7,685 |
| గత సంవత్సరం మీద పెరుగుదల శాతం | 12.88 | 19.24 | 3.58 | 9.34 | -29 |
| రెవెన్యూ వసూళ్ళలో శాతంగా మొత్తం గ్రాంట్లు | 12.75 | 14.78 | 12.22 | 11.57 | 7.40 |

*మూలం : ఆర్థిక పద్దులు*

గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన గ్రాంట్లు ₹ 3,140 కోట్లు తగ్గాయి. ప్రధానంగా ప్రణాళికేతర గ్రాంట్లలోనూ (₹ 2,715 కోట్లు), ఇంకా రాష్ట్ర ప్రణాళికా పథకాలకు ఇచ్చే గ్రాంట్లలోనూ (₹ 734 కోట్లు) ఈ తగ్గుదల ఉన్నది. ఐతే, కేంద్ర ప్రణాళికా పథకాలలో (₹ 119 కోట్లు), కేంద్ర ప్రాయోజిత పథకాలలో (₹ 190 కోట్లు) గ్రాంట్లు పెరిగాయి. ప్రణాళికేతర గ్రాంట్లలో ముఖ్యంగా స్థానిక సంస్థలకు ఇచ్చే గ్రాంట్లలోనూ, ఇంకా ప్రత్యేక సమస్యలు - జాతీయ విపత్తు స్పందన నిధి మొదలైన గ్రాంట్లలో తగ్గుదల ఉన్నది. ఈ సంవత్సరం అందిన మొత్తం సహాయక గ్రాంట్లు రెవెన్యూ రాబడులలో 7.40 శాతం ఉన్నాయి (గత సంవత్సరం ఇది 11.57 శాతం).

### 1.6.3.2 పదమూడవ ఆర్థిక సంఘం గ్రాంట్లు

పదమూడవ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన గ్రాంటుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**పట్టిక 1.9: పదమూడవ ఆర్థిక సంఘం గ్రాంట్లు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు వివరం | ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన మొత్తం | వాస్తవంగా వచ్చినది | కొరత | వ్యయం |
|---|---|---|---|---|---|
| 1 | స్థానిక సంస్థలకు | | | | |
| | పంచాయతీరాజ్ సంస్థలకు గ్రాంట్లు | 659.55 | లేదు | 659.55 | లేదు |
| | వీటికి నిర్వాహక గ్రాంట్లు | 452.62 | లేదు | 452.62 | లేదు |
| | పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు | 242.15 | లేదు | 242.15 | లేదు |
| | వీటికి నిర్వాహక గ్రాంట్లు | 166.18 | లేదు | 166.18 | లేదు |
| | ప్రత్యేక ప్రాంత గ్రాంట్లు | 5.90 | లేదు | 5.90 | లేదు |
| | ప్రత్యేక ప్రాంత నిర్వాహక గ్రాంట్లు | 2.90 | లేదు | 2.90 | లేదు |
| 2 | విపత్తు సాయం | 420.74 | 420.74 | లేదు | 420.74 |
| 3 | ప్రయోజనాల మెరుగుదల గ్రాంటు | 83.96 | లేదు | 83.96 | లేదు |
| | ఎ. శిశుమరణాల రేటు తగ్గింపు | లేదు | 13.70 | లేదు | లేదు |
| 4 | పర్యావరణ సంబంధ గ్రాంటు | 138.16 | 67.16 | 71 | 40.83 |
| 5 | ప్రాథమిక విద్య | 188 | 188 | లేదు | 188 |
| 6 | రహదార్లు, వంతెనలు | 234 | లేదు | 234 | లేదు |
| 7 | వ్యక్తిత్వ వికాసం | 6 | 6 | లేదు | 6 |
| 8 | నిర్దిష్ట గ్రాంట్లు | 312.50 | 29.90 | 282.60 | 29.46 |
| | మొత్తం | **2,912.66** | **725.50** | **2,200.86** | **685.03** |

*మూలం : శాఖాపరమైన సమాచారం*

పదమూడవ ఆర్థిక సంఘం సిఫార్సులమేరకు భారత ప్రభుత్వం ప్రణాళికేతర గ్రాంట్ల కింద ఈ సంవత్సరం ₹ 2,912.66 కోట్లు కేటాయించిందికానీ 2012-13లో ₹ 725.50 కోట్లు మాత్రమే విడుదల చేసింది. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించని కారణంగా (₹ 1,529.30 కోట్లు), 2011-12లో విడుదల చేసిన గ్రాంట్లకు వినియోగ ధృవపత్రాలు సమర్పించకపోవటం వలన (₹ 366.56 కోట్లు), ఇంకా నియమాలు పాటించని కారణంగా (₹ 305 కోట్లు) కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లను పూర్తి స్థాయిలో విడుదల చేయలేదు.

*కోర్టు ఉత్తర్వుల కారణంగా స్థానిక సంస్థలకు ఎన్నికలను సకాలంలో నిర్వహించలేకపోయామని ప్రభుత్వం బదులిచ్చింది (2013 డిశంబరు).*

ఆయా శాఖలు తమకు అందిన గ్రాంట్లను సక్రమంగా వినియోగించుకొనే విధంగా ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలి. వినియోగ ధృవపత్రాలు సకాలంలో పంపుకొని, కేంద్రం నుంచి తమకు రావలసిన గ్రాంట్లను పూర్తి స్థాయిలో సాధించుకుని రాష్ట్ర ప్రయోజనాలకు తగురీతిలో వినియోగించుకోవాలి. నిర్వాహక గ్రాంట్లకు అర్హత పొందేలాగున అన్ని నియమాలను సక్రమంగా పాటించటంపై దృష్టిపెట్టాలి.

### 1.6.4 రాష్ట్రంలో పథకాలను అమలుచేస్తున్న సంస్థలకు రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధంలేకుండా నేరుగా ఇచ్చిన నిధులు

కీలకమైనవిగా గుర్తించిన సామాజిక, ఆర్థిక రంగాలలోని వివిధ పథకాలను, కార్యక్రమాలను అమలు చేయడానికి రాష్ట్రం లోని కొన్ని సంస్థలకు భారత ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను నేరుగా విడుదల చేస్తోంది. ఈ నిధులు రాష్ట్ర బడ్జెట్/ రాష్ట్ర ట్రెజరీ వ్యవస్థద్వారా రాని కారణంగా వీటి వివరాలు రాష్ట్ర ఆర్థిక పద్దులలో నమోదుకావు. మొత్తం వనరుల లభ్యతకు సంబంధించిన సమగ్ర స్వరూపాన్ని తెలపడంకోసం రాష్ట్రంలో వివిధ పథకాలను అమలు చేస్తున్న సంస్థలకు[11] భారత ప్రభుత్వం నుండి నేరుగా ₹ 10 కోట్లకు మించి నిధులు వచ్చిన సందర్భాలను ***అనుబంధం 1.7***లో ఇవ్వడం జరిగింది.

రాష్ట్రంలో వివిధ కేంద్ర పథకాలు/కార్యక్రమాలను అమలు చేస్తున్న సంస్థలకు, ప్రస్తుత సంవత్సరంలో భారత ప్రభుత్వం ₹ 8,276 కోట్లను రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధం లేకుండా నేరుగా విడుదల చేసింది.

ఈ విధంగా వచ్చే నిధుల వినియోగాన్ని ఏ ఒక్క సంస్థా పర్యవేక్షించటం లేదు. అంతేకాకుండా, ఏ ఏడాదిలోనైనా ఏదైనా ఒక ప్రధాన పథకంపైగానీ ఇతర ముఖ్య పథకాలపైగానీ ఈ నిధుల నుంచి పెట్టిన ఖర్చుల సమాచారంకూడా అందుబాటులో లేదు. ఈ సంస్థలన్నీ జమా-లెక్కల విషయంలో ఒకే విధానాన్ని అనుసరించి, ఖర్చుల నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పిస్తూ వివరాలన్నింటినీ పక్కాగా నమోదు చేస్తే తప్ప నేరుగా విడుదలైన ఈ నిధుల అంతిమ వినియోగాన్ని పర్యవేక్షించటం చాలా కష్టమవుతుంది.

## 1.7 క్యాపిటల్ రాబడులు

2008-13 సంవత్సరాలలో క్యాపిటల్ రాబడుల వివరాలు, కూర్పు ఈ కింది విధంగా ఉన్నాయి.

**పట్టిక 1.10: రాబడుల కూర్పు, సరళి**

**(₹ కోట్లలో)**

| రాబడి వనరులు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| క్యాపిటల్ రాబడులు | 15723 | 19896 | 18895 | 19615 | 23737 |
| సంకీర్ణ క్యాపిటల్ రాబడులు | 0 | 0 | 0 | 0 | 0 |
| లోన్లు, అడ్వాన్సుల వసూలు | 370 | 143 | 173 | 165 | 426 |
| ప్రజా ఋణం ద్వారా వచ్చినవి | 15353 | 19753 | 18722 | 19450 | 23311 |
| డెట్ క్యాపిటల్ రాబడి వృద్ధి రేటు | 37.92 | 28.66 | -5.22 | 3.89 | 19.85 |
| నాన్‌డెట్ క్యాపిటల్ రాబడి వృద్ధి రేటు | 93.72 | -61.35 | 20.98 | -4.62 | 158.18 |
| జీఎస్‌డీపీ వృద్ధి రేటు | 16.98 | 11.73 | 19.75 | 14.74 | 13.83 |
| క్యాపిటల్ రాబడి వృద్ధి రేటు (శాతం) | -12.07 | 26.54 | -5.03 | 3.81 | 21.01 |

*మూలం : ఆర్థిక పద్దులు*

[11] పథకాలను అమలు చేసే సంస్థలలో ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు కూడా ఉంటాయి. ఏదైనా పథకాన్ని అమలు చేయడంకోసం భారత ప్రభుత్వం నుండి నిధులను పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం వీటికి అనుమతినిస్తుంది. సర్వ శిక్షా అభియాన్ పథకాన్ని అమలు చేసే రాష్ట్ర స్థాయి అమలు సంస్థ, జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకాన్ని అమలు చేసే రాష్ట్ర ఆరోగ్య మిషన్ వంటివి వీటికి ఉదాహరణలు

గత సంవత్సరంతో పోలిస్తే 2012-13లో క్యాపిటల్ రాబడి 21 శాతం పెరిగింది. ప్రధానంగా లోన్లు, అడ్వాన్సుల వసూలు ₹ 261 కోట్ల మేర పెరగటం (ఇందులో విద్యుత్తు ప్రాజెక్టుల ఋణాల వసూలు ₹ 211 కోట్లు ఉన్నది), అలాగే ప్రజాఋణం ద్వారా వచ్చినది ₹ 3,861 కోట్ల మేర (19.85 శాతం) పెరగటం ఇందుకు కారణం.

## 1.8 ప్రజా పద్దులోకి రాబడులు

చిన్న మొత్తాల పొదుపు, ప్రావిడెంట్ నిధులు, రిజర్వు నిధులు, డిపాజిట్లు, అనామతు, జమలు మొదలైన లావాదేవీలకు సంబంధించిన రాబడులు, చెల్లింపుల వివరాలు సంచితనిధిలో చోటు చేసుకొనవు. వీటిని రాజ్యాంగం లోని 266(2)వ అధికరణం కింద ఏర్పరచిన ప్రజాపద్దులో నమోదు చేస్తారు. వీటిపై రాష్ట్ర శాసనసభ ఓటింగ్ ఉండదు. వీటి విషయంలో ప్రభుత్వం ఒక బ్యాంకు లాగా పనిచేస్తుంది. చెల్లింపులకు పోను మిగిలిన మొత్తం ప్రభుత్వవినియోగానికి అందుబాటులో ఉండే నిధి అవుతుంది.

**పట్టిక 1.11: ప్రజాపద్దులోని ఆదాయవ్యయాల కూర్పు, సరళి**

(₹ కోట్లలో)

| వివరాలు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| ఎ. ప్రజాపద్దులోని ఆదాయాలు | | | | | |
| చిన్న మొత్తాల పొదుపు, ప్రావిడెంట్ నిధులు | 2,351 | 2,383 | 3,130 | 3,376 | 3,580 |
| రిజర్వు ఫండు | 1,411 | 1,897 | 3,017 | 2,873 | 2,243 |
| డిపాజిట్లు, అడ్వాన్సులు | 39,454 | 35,484 | 38,608 | 42,963 | 48,722 |
| సస్పెన్స్, వగైరా | 12,329 | 12,229 | 16,433 | 19,315 | 22,333 |
| జమలు | 16,958 | 19,787 | 15,030 | 17,524 | 18,039 |
| మొత్తం (ఎ) | 72,503 | 71,780 | 76,218 | 86,051 | 94,917 |
| బి. ప్రజాపద్దు వ్యయాలు | | | | | |
| చిన్న మొత్తాల పొదుపు, ప్రావిడెంట్ నిధులు | 1,781 | 1,422 | 1,527 | 2,156 | 2,390 |
| రిజర్వు ఫండు | 515 | 1,308 | 1,221 | 1,621 | 2,436 |
| డిపాజిట్లు, అడ్వాన్సులు | 41,266 | 36,921 | 36,905 | 41,618 | 47,056 |
| సస్పెన్స్, వగైరా | 12,008 | 12,239 | 16,373 | 20,026 | 22,599 |
| జమలు | 18,579 | 18,353 | 16,381 | 17,427 | 18,720 |
| మొత్తం (బి) | 74,149 | 70,243 | 72,407 | 82,848 | 93,201 |
| ప్రజాపద్దు నికరం (ఎ) - (బి) | **(-)1,646** | **1,537** | **3,811** | **3,203** | **1,716** |

*మూలం: ఆర్థిక పద్దులు*


ప్రజాపద్దులోని నికర ఆదాయం 2008-09 నుంచి 2010-11 సంవత్సరాల మధ్యన పెరిగాయి. అయితే, ఈసంవత్సరం నిరుటి మీద ₹ 1,487 కోట్లు (46.42 శాతం) తగ్గాయి.

## 1.9 వనరుల వినియోగం

### 1.9.1 ఖర్చుల పెరుగుదల, వాటి కూర్పు

2008-13 మధ్యగల ఐదేళ్ళ కాలంలో మొత్తం ఖర్చు సరళిని, కూర్పును చార్టు **1.6** తెలియజేస్తుంది. 'ఆర్థిక వర్గీకరణ', 'కార్యకలాపాలవారీగా ఖర్చు'ల దృష్ట్యా మొత్తం వ్యయం కూర్పును చార్టులు **1.7, 1.8** లలో చూపడం జరిగింది.

**చార్టు 1.6 : మొత్తం వ్యయం సరళి, కూర్పు**





*మూలం : ఆర్థిక పద్దులు*
*గమనిక : తిరిగి చెల్లించిన ప్రజా ఋణం 7,677 కోట్లు మొత్తం వ్యయంలో చేర్చలేదు.*

2012-13 లో మొత్తం వ్యయం (₹ 1,21,764 కోట్లు) గత ఏడాది (₹ 1,09,120 కోట్లు) కంటే ₹ 12,644 కోట్లమేర (11.59 శాతం) పెరిగింది. ప్రధానంగా రెవెన్యూ వ్యయంలోని పెరుగుదల (₹ 12,287 కోట్లు), క్యాపిటల్ వ్యయంలోని పెరుగుదల (₹ 1,427 కోట్లు) కారణంగా మొత్తం వ్యయం పెరిగింది. ప్రస్తుత సంవత్సరం 85 శాతం ఖర్చులకు రెవెన్యూ రాబడులనూ, మిగతా ఖర్చులకు ఋణాల ద్వారా సమీకరించుకున్న నిధులను వినియోగించారు. ఐతే మొత్తం వ్యయం బడ్జెట్‌లో అంచనావేసిన మొత్తం (₹ 1,45,855 కోట్లు) కన్నా తక్కువగానే ఉన్నది.

జీఎస్‌డీపీలో 13.77 శాతంగా ఉన్న ప్రస్తుత సంవత్సరపు రెవెన్యూ వ్యయం నిరుటి మీద ₹ 12,287 కోట్లు పెరిగింది. సాగునీరు, వరదల నియంత్రణ (₹ 2,167 కోట్లు) విద్య, క్రీడలు, కళలు, సంస్కృతి (₹ 1,422 కోట్లు), షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనుకబడిన కులాల సంక్షేమం (₹ 1,433 కోట్లు), వడ్డీ చెల్లింపులు, ఋణాల సర్దుబాటు (₹ 1,101 కోట్లు); సాంఘిక సంక్షేమం, పోషకాహారం (₹ 1,010 కోట్లు), విద్యుత్తు (₹ 1,881 కోట్లు) కింద రెవెన్యూ ఖర్చు గణనీయంగా పెరిగింది.

రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల విషయంలో, ఖర్చుల నాణ్యత ఎల్లప్పుడూ ప్రాధాన్యత గల అంశంగా ఉంటుంది. ప్రస్తుతం, రాష్ట్ర రెవెన్యూ వ్యయం మొత్తం వ్యయంలో సుమారు 84 శాతం ఉన్నది. ఇది ఆస్తుల కల్పనకూ, మౌలిక వసతులకూ స్వల్ప ప్రాధాన్యతనిస్తూ (16 శాతం), వర్తమాన వినియోగ స్వభావం కలిగి ఉండటంతో రాష్ట్రాభివృద్ధి అవకాశాలను హరిస్తుంది. కనుక అనుత్పాదక రెవెన్యూ వ్యయాంశాలను గుర్తించవలసి ఉంది.


**చార్టు 1.7 : మొత్తం ఖర్చులో అంశాల వారీగా సరళి**




*మూలం : ఆర్థిక పద్దులు*

2012-13లో క్యాపిటల్ ఖర్చు (₹ 15,149 కోట్లు) నిరుటి ఖర్చు (₹ 13,722 కోట్లు) కంటే ₹ 1,427 కోట్లు పెరిగింది. ఇది మొత్తం వ్యయంలో 12.44 శాతం ఉన్నది. రహదారులు - వంతెనల పై (₹ 907 కోట్లు), భారీ-మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులపై (₹ 131 కోట్లు), ప్రధానంగా పెరుగుదల ఉన్నది. జీఎస్‌డీపీ లో 2.03 శాతంగా ఉన్న క్యాపిటల్ వ్యయం 2012-13 సంవత్సరానికి స్థూల ఆర్థిక నమూనా ప్రకటన (ఎమ్ఈఎఫ్ఎస్)లో అంచనా వేసిన ₹ 19,973 కోట్ల కన్నా తక్కువగానే ఉన్నది.

ఈ సంవత్సరం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు నిరుటి మీద 21.47 శాతం తగ్గాయి. మొత్తం వ్యయంలో ఇవి 3.21 శాతం ఉన్నాయి. 2008-13 మధ్యగల ఐదేళ్ళ కాలంలో ఋణాలు, అడ్వాన్సులుగా ఇచ్చినది మొత్తం వ్యయంలో రెండు నుంచి ఐదు శాతం మధ్యన ఉన్న ది.




అంశాలవారీగా సరళి: మొత్తం వ్యయంలో సాధారణ సేవల వాటా, సామాజిక సేవల వాటాలు నిరుటికంటే 2012-13లో 0.12 శాతం, 0.55 శాతం చొప్పున తగ్గాయి. మొత్తం వ్యయంలో ఆర్థిక సేవల వాటా 2.1 శాతం పెరిగింది.

*మూలం : ఆర్థిక పద్దులు*

### 1.9.2 తప్పనిసరి ఖర్చులు

రెవెన్యూ పద్దు కింద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పనిసరి ఖర్చుల్లో ప్రధానంగా వడ్డీ చెల్లింపులు, జీతాలు/వేతనాలు, పింఛన్లు, సబ్సిడీల ఖర్చులు ఉన్నాయి. ఈ అంశాలపై 2008-13 మధ్య కాలంలో అయిన ఖర్చుల సరళిని పట్టిక **1.12** లోనూ చార్టు **1.9** లోనూ చూపడమైంది.

**పట్టిక 1.12: తప్పనిసరి ఖర్చులలోని అంశాలు**

(₹ కోట్లలో)

| తప్పనిసరి ఖర్చుల్లోని అంశం | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | బడ్జెట్ అంచనాలు | వాస్తవంగా అయిన ఖర్చు | శాతంలో వ్యత్యాసం |
| జీతాలు*, వేతనాలపై ఖర్చు, ఇందులో | 14,539(23) | 17,721(27) | 23,844(29) | 26,823(30) | 29,514(29) | 30,071(29) | 1.89 |
| (i) ప్రణాళికేతర పద్దు | 12,883 | 15,706 | 21,128 | 23,828 | 27,673 | 28,071 | 1.44 |
| (ii) ప్రణాళికా పద్దు** | 1,656 | 2,015 | 2,716 | 2,995 | 1,841 | 2,000 | 8.64 |
| వడ్డీ చెల్లింపులు | 8,057 | 8,914 | 9,675 | 10,561 | 11,662 | 11,662 | 0 |
| పింఛన్లు | 5,518 | 6,339 | 9,609 | 11,110 | 11,480 | 12,089 | 5.30 |
| సబ్సిడీలు | 6,213 | 6,056 | 6,543 | 7,313 | 9,983 | 10,658 | 6.76 |
| మొత్తం | **34,327(55)** | **39,030(62)** | **49,671(61)** | **55,807(62)** | **62,639(56 )** | **64,480(63)** | **2.94** |

*మూలం : పీఏజీ (ఎ అండ్ ఇ) కార్యాలయంలోని ఓచర్ లెవెల్ కంప్యూటరైజేషన్ సమాచారం*

*గమనిక : బ్రాకెట్లలోని అంకెలు రెవెన్యూ వ్యయం శాతాన్ని తెలియజేస్తాయి*

* సహాయక గ్రాంట్ల నుండి చెల్లించిన జీతాలు, వర్క్ ఛార్జ్‌డ్ ఎస్టాబ్లిష్‌మెంట్ కూడా ఇందులో ఉన్నాయి.


** కేంద్ర ప్రాయోజిత పథకాల కింద చెల్లించిన జీతాలు, వేతనాలు కూడా ప్రణాళికా పద్దులో ఉన్నాయి.

2012-13 లో జీతాలు, వేతనాలు, పింఛన్లు, వడ్డీ చెల్లింపులు, సబ్సిడీలపై చేసిన తప్పనిసరి ఖర్చులు ప్రణాళికేతర రెవెన్యూ వ్యయంలో 83 శాతం ఉన్నాయి.

### 1.9.2.1 జీతాలు, వేతనాలు

ప్రస్తుత సంవత్సరం జీతాలు, వేతనాలపై ఖర్చు గత ఏడాదికంటే 12.10 శాతం పెరిగింది. ఇది బడ్జెట్ అంచనాల కంటే 1.89 శాతం ఎక్కువగా, 13వ ఆర్థిక సంఘం అంచనా (₹16,672 కోట్లు) కన్నా కూడా ఎక్కువగానూ ఉన్నది. ఐతే, రాష్ట్ర ప్రభుత్వం ఎమ్ఈఎఫ్ఎస్‌లో చూపిన అంచనా (₹ 30,517 కోట్లు) కన్నా తక్కువగా ఉన్నది. ఈ సంవత్సరం జీతాలపై ఖర్చు రెవెన్యూ వ్యయంలో 29 శాతంగానూ, ప్రణాళికేతర రెవెన్యూ వ్యయంలో 39 శాతంగానూ ఉన్నది.

**చార్టు 1.9 : 2008-13 మధ్య ప్రణాళికేతర రెవెన్యూ వ్యయంలో తప్పనిసరి ఖర్చు వాటా**




*మూలం : ఆర్థిక పద్దులు*

### 1.9.2.2 వడ్డీ చెల్లింపులు

ఈ సంవత్సరం రెవెన్యూ వ్యయంలో వడ్డీ చెల్లింపుల వాటా 11 శాతం ఉన్నప్పటికీ, వడ్డీ చెల్లింపులు గత ఏడాది కంటే ₹ 1,101 కోట్లు (10.42 శాతం) పెరిగాయి. ప్రధానంగా, అంతర్గత ఋణాలపై వడ్డీలో పెరుగుదల (₹ 1,004 కోట్లు) దీనికి కారణం . ఐతే, ఇది స్థూల ఆర్థిక నమూనా ప్రకటన (ఎమ్ఈఎఫ్ఎస్) అంచనా (₹ 11,977 కోట్లు) కంటేనూ, పదమూడవ ఆర్థిక సంఘం అంచనా (₹ 12,355 కోట్లు) కన్నా కూడా తక్కువగానే ఉన్నది. 2012-13లో వడ్డీ చెల్లింపులు మొత్తం రెవెన్యూ రాబడులలో 11.23 శాతం వద్ద ఉండగా ఇది మధ్య కాలిక ద్రవ్య విధానం (ఎమ్‌టీఎఫ్‌పీ)లో పేర్కొన్న 10.94 శాతంకన్నా అధికంగా ఉన్నది.

### 1.9.2.3 పింఛన్లు

రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదార్లకు ప్రస్తుత సంవత్సరం పింఛన్లు, ఇతర పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపుల కోసం అయిన ఖర్చు ₹ 12,089 కోట్లు. రెవెన్యూ రాబడులలో ఇది 11.64 శాతం. ఇవి 2011-12 సంవత్సరపు చెల్లింపుల (₹ 11,110 కోట్లు) కంటే ₹ 979 కోట్ల మేర పెరిగాయి. ఈ ఏడాది ఈ అంశంపై అయిన ఖర్చు, బడ్జెట్ అంచనాలు (₹ 11,480 కోట్లు), ఇంకా పదమూడవ ఆర్థిక సంఘం అంచనాల (₹ 9,379 కోట్లు) కంటే ఎక్కువ ఉన్నది. ఐతే, రాబోయే సంవత్సరాలలో, ప్రతి ఏటా చెల్లించాల్సి ఉన్న పింఛను మొత్తాలను యాక్చ్యురియల్ ప్రాతిపదికన లెక్కగట్టాలని ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అలా లెక్కించలేదు.

*కాంట్రిబ్యూటరీ పింఛను పథకం*

రాష్ట్ర ప్రభుత్వం, 2004 సెప్టెంబరు 1 తరువాత నియుక్తులైన ఉద్యోగుల కోసం కాంట్రిబ్యూటరీ పింఛను పథకాన్ని ప్రవేశ పెట్టింది. మార్గదర్శకాల ప్రకారం, ప్రతి ఉద్యోగి, ప్రతి నెలలోనూ తన మూలవేతనం, కరవుభత్యంల నుండి 10 శాతం తప్పనిసరిగా ఈ పింఛను కోసం చెల్లించాలి. దీనికి సమాన మొత్తాన్ని ప్రభుత్వం తన వాటాగా చెల్లిస్తుంది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) ఈ పథకానికి సంబంధించిన రికార్డులను భద్రపరచే కేంద్రీయ సంస్థగా వ్యవహరిస్తుంది. ఉద్యోగుల, ప్రభుత్వ వాటాల వివరాలను ఎన్ఎస్‌డీఎల్‌కూ, చెల్లించిన మొత్తాలను కొత్త పింఛను పథకం ట్రస్టు నియమించిన ఫండ్ మేనేజర్లకూ పంపించాలి. ప్రభుత్వం, ఎన్ఎస్‌డీఎల్‌తో 2008 నవంబరు 21న, కొత్త పింఛను పథకం ట్రస్టుతో 2009 సెప్టెంబరు 15న ఒప్పందాలను కుదుర్చుకుంది.

ఉద్యోగుల నుండి వసూలు చేసినదీ, ప్రభుత్వం తన వంతుగా ఇచ్చినదీ కలుపుకొని 2012-13లో ₹ 1,048.91 కోట్లను ఎన్ఎస్‌డీఎల్/ట్రస్టీ బ్యాంకుకు బదిలీ చేశారు. అయితే 2013 మార్చి 31 నాటికి ఎన్ఎస్‌డీఎల్‌కు బదిలీ చేయవలసిన మొత్తం ₹ 703.55 కోట్లు ఉన్నది. **పథకం ఆరంభమైన దగ్గర నుండీ తాను చెల్లించవలసిన మొత్తం, అలాగే ఉద్యోగులు చెల్లించవలసిన మొత్తాలను, వీటి మీద వచ్చే వడ్డీలను ప్రభుత్వం ఇంత వరకూ లెక్క గట్టలేదు. అందువలన 2012-13లో ప్రభుత్వం తనవాటాగా చెల్లించిన మొత్తంలో కొరత ఏమైనా ఉన్నదీ లేనిదీ, ఒకవేళ కొరత ఉంటే మిగులు ఆదాయం మీద దాని ప్రభావం అంచనా వేయలేము.** ఎన్ఎస్‌డీఎల్/ట్రస్టీ బ్యాంకుకు బదిలీ కాకుండా ఫండ్‌లోనే ఉండిపోయిన మొత్తాలపై చెల్లించవలసిన వడ్డీని కూడా ఇంత వరకూ లెక్కచెప్పలేదు.

*2010 తర్వాత వచ్చిన కంట్రిబ్యూషన్లను ఫండ్ మేనేజరుకు బదిలీ చేశామనీ, 2010కి ముందు ఉద్యోగుల నుంచి వసూలు చేసిన మొత్తాల వివరాలు తెలియనందున ఈ సమాచారం అన్ని డీడీఓల నుంచి సేకరించి మూడు నెలల్లో పూర్తి చేయగలమనీ రాష్ట్ర ప్రభుత్వం సమీక్షారంభ సమావేశంలో (2013 ఆగస్టు) చెప్పింది. ఫండ్‌లో ఉండిపోయిన మొత్తాలపై చెల్లించ వలసిన వడ్డీ మొత్తాన్ని లెక్కకట్టవలసి వున్నదని సమీక్షానంతర సమావేశంలో (2013 డిశంబరు) తెలిపింది. వసూలు చేసిన మొత్తాలను బదిలీచేసే పని జరుగుతున్నదనీ, అది పూర్తయిన మీదట వడ్డీ మొత్తాలనూ లెక్కించి చందాదారుల ఖాతాలకు జమ చేస్తామని కూడా చెప్పింది.*

### 1.9.2.4 సబ్సిడీలు

ప్రస్తుత సంవత్సరంలో సబ్సిడీలపై చేసిన మొత్తం వ్యయం ₹ 10,658 కోట్లు. ఇందులో బియ్యంపై సబ్సిడీ ₹ 2,500 కోట్లు (23 శాతం), విద్యుత్‌పై సబ్సిడీ ₹ 6,178 కోట్లు (58 శాతం), వ్యవసాయంపై సబ్సిడీ ₹ 1,528 కోట్లు (14 శాతం) ఉన్నాయి. సబ్సిడీల వ్యయం గత సంవత్సరం కంటే ₹ 3,345 కోట్లు (45.74 శాతం) మేర పెరిగినప్పటికీ, ఎమ్ఈఎఫ్ఎస్ అంచనాల (₹ 13,362 కోట్లు) కంటే ఇది తక్కువగానే ఉన్నది.

ప్రభుత్వ శాఖలవారీగా సబ్సిడీల వివరాలు పట్టిక **1.13**లో ఉన్నాయి.

**పట్టిక 1.13: శాఖలవారీగా సబ్సిడీలు**

**(₹ కోట్లలో)**

| ప్రభుత్వ శాఖలు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| పౌర సరఫరాలు | 2,439 | 2,481 | 2,329 | 2,358 | 2,692 |
| విద్యుత్తు | 3,385 | 3,212 | 3,646 | 4,300 | 6,178 |
| వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు | 154 | 238 | 243 | 639 | 1,528 |
| ఇతర శాఖలు[12] | 235 | 125 | 325 | 16 | 260 |
| **మొత్తం సబ్సిడీ** | **6,213** | **6,056** | **6,543** | **7,313** | **10,658** |
| మొత్తం రెవెన్యూ వ్యయం | 61,854 | 63,448 | 78,534 | 90,415 | 1,02,702 |
| రెవెన్యూ వ్యయంలో సబ్సిడీ శాతం | 10.04 | 9.54 | 8.33 | 8.09 | 10.38 |

*మూలం : ఆర్థిక పద్దులు*

ఈ సంవత్సరం సబ్సిడీలు రెవెన్యూ వ్యయంలో 10.38 శాతం ఉన్నాయి. ఏపీట్రాన్స్‌కో సంస్థకు వ్యవసాయ సబ్సిడీపరంగా ఇచ్చిన సహాయక గ్రాంటు ₹ 6,178 కోట్లు, ఇంకా పరిశ్రమలకు విద్యుత్ సబ్సిడీ ₹ 191 కోట్లు, అన్నపూర్ణ పథకం కోసం సబ్సిడీ ₹ మూడు కోట్లు, బ్యాంకుతో అనుసంధానం చేసిన ఆదాయ పథకానికి సబ్సిడీ ₹ 19 కోట్లు, వడ్డీ సబ్సిడీ ₹ రెండు కోట్లు మొత్తం కలిపి ₹ 6,393 కోట్లు గ్రాంట్ల రూపంలో ఇచ్చినవి ఉన్నాయి.

[12] పరిశ్రమలు - వాణిజ్యం, గ్రామీణాభివృద్ధి, మైనారిటీ సంక్షేమం, సమాచార సాంకేతిక పరిజ్ఞానం, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, స్త్రీ-శిశు-వికలాంగుల సంక్షేమం, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖలు

ఇంతేకాకుండా, వివిధ సామాజిక - ఆర్థిక సేవలకు గ్రాంటు రూపంలో బడ్జెటరీ సాయం కూడా లభిస్తున్నది. ఇది సబ్సిడీ తరహాలో ఉంటుంది. ఈ విధంగా 2012-13 సంవత్సరంలో ఇచ్చిన గ్రాంట్ల వివరాలు పథకాలవారీగా పట్టిక **1.14**లో ఉన్నాయి.

**పట్టిక 1.14 : శాఖలు, సంస్థలవారీగా గ్రాంట్ల తరహాలో సబ్సిడీలు**

**(₹ కోట్లలో)**

| సెక్టారు | శాఖ | పథకం పేరు | మొత్తం |
|---|---|---|---|
| సాధారణ సేవలు | రెవెన్యూ | పశుగ్రాసం సరఫరా | 5 |
| | | ప్రమాద బీమా పథకం (ఆపద్బంధు) కింద బీపీఎల్ కుటుంబాలకు ఆర్థికసాయం | 24 |
| | | విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల సరఫరా | 69 |
| సాంఘిక సేవలు | వైద్య, ఆరోగ్య | ఆరోగ్యశ్రీ ఆరోగ్య పరిరక్షణ ట్రస్టు | 463 |
| | | ఆరోగ్యశ్రీ వర్తించని బీపీఎల్ కుటుంబాలకు వైద్యం కోసం నిమ్స్‌కు ఆర్థికసాయం | 10 |
| | సాంఘిక సంక్షేమం | 'ఇందిరమ్మ' పథకం కింద బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాల సేకరణ | 102 |
| ఆర్థిక సేవలు | వ్యవసాయం | పంటల బీమా పథకానికి ప్రీమియం కోసం సన్నకారు రైతులకు ఆర్థికసాయం | 292 |
| | రవాణా | వివిధ వర్గాల పౌరులకు ఇస్తున్న రాయితీల భర్తీ (రీఇంబర్స్‌మెంట్) కోసం ఏపీఎస్ఆర్‌టీసీకి ఆర్థికసాయం | 200 |
| | గ్రామీణాభివృద్ధి | స్త్రీ నిధి - మహిళలకు స్వల్ప ఋణాల కోసం సహకార బ్యాంకు | 100 |
| | పరిశ్రమలు | కొనుగోలు పన్ను రాయితీల భర్తీ కోసం సహకార చక్కెర మిల్లులకు ఆర్థికసాయం | 50 |
| | వ్యవసాయం | చెరకు రైతులకు మద్దతు ధర చెల్లించేందుకు చక్కెర మిల్లులకు ఆర్థికసాయం | 30 |
| | పరిశ్రమలు | అన్ని ఎస్ఎస్ఐ మరియు ఆహార తయారీ సంస్థలకు 'పావలావడ్డీ' పథకం వర్తింపు | 14 |
| | పశు సంవర్థక, మత్స్య | విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల సరఫరా | 650 |
| | | సీఎం ప్యాకేజీ కింద పాడి పశువుల సరఫరా | 7 |
| | | బీమా ప్రీమియం చెల్లింపు కోసం పశువుల పెంపకందార్లకు ఆర్థికసాయం | 1 |
| | | ఐస్ బాక్సుల సరఫరా | 1 |
| | | పాడి పశువుల సరఫరా | 0.43 |
| | విద్యుత్తు | 'ఇందిరమ్మ' పథకం కింద రీఇంబర్స్‌మెంట్ కోసం ఏపీట్రాన్స్‌కో/డిస్కంలకు ఆర్థిక సాయం | 0.38 |
| | మొత్తం | | **2019** |

*మూలం : 2012-13 సంవత్సరపు ఆర్థిక పద్దులు*

*ప్రజా ప్రయోజనాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల కారణంగా సబ్సిడీల వ్యయంలో పెరుగుదల అనివార్యం అవుతోందని ప్రభుత్వం బదులిచ్చింది (2013 డిశంబరు).*

### 1.9.3 స్థానిక సంస్థలకూ, ఇతర సంస్థలకూ ఆర్థిక సాయం

దేశంలో భాగస్వామ్య పాలనావ్యవస్థనుపెంపొందించడానికి పంచాయతీరాజ్ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థల వంటి స్థానిక స్వయం పాలక సంస్థలకు అధికారాలను అప్పగించాలని భారత ప్రభుత్వం 73వ, 74వ రాజ్యాంగ సవరణలను చేసింది. అంతేకాకుండా, అనుయాయి ఆర్థిక సంఘాల ద్వారా నిధులను అందజేస్తూ, కీలకమైన సాంఘిక-ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యతను స్థానిక సంస్థలకు అప్పగించింది. ఈ స్థానిక సంస్థలు స్వయంపాలక సంస్థలుగా

కార్యకలాపాలు నిర్వహించేందుకూ, భారత రాజ్యాంగంలోని 11వ, 12వ షెడ్యూళ్ళలో పేర్కొన్న వాటితో సహా ఆర్థికాభివృద్ధికీ, సామాజిక న్యాయానికీ దోహదపడే పలు పథకాలను అమలు చేసేందుకూ తగిన అధికారాలు, విధులు, బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు అప్పగించాలి.

రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం-1994 ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో మూడంచెల పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో నగరపాలక సంస్థల ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల చట్టం-1994ను చేసింది. పురపాలక సంస్థల పాలనా వ్యవహారాలు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థల చట్టం-1965 ప్రకారం జరుగుతాయి.

### 1.9.3.1 స్థానిక సంస్థలకు ఆర్థిక సాయం

గత నాలుగు సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకూ, ఇతర సంస్థలకు గ్రాంట్లు, ఋణాల రూపేణా అందచేసిన ఆర్థికసాయం వివరాలు ఈ దిగువ పట్టికలో ఉన్నాయి.

**పట్టిక 1.15 : స్థానిక సంస్థలు మొదలైన వాటికి ఆర్థిక సాయం**

**(₹ కోట్లలో)**

| | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| విద్యాసంస్థలు (ఎయిడెడ్ పాఠశాలలు, ఎయిడెడ్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వగైరా) | 1,820 | 1,994 | 2,876 | 7,178 | **7,169** |
| నగరపాలక సంస్థలు, పురపాలికలు | 4,105 | 3,142 | 3,671 | 3,361 | **3,468** |
| జిల్లా పరిషత్‌లు, ఇతర పంచాయతీరాజ్ సంస్థలు | 2,503 | 1,867 | 1,745 | 3,023 | **2,677** |
| అభివృద్ధి సంస్థలు | 11,791 | 7,481 | 8,363 | 11,341 | **12,262** |
| వైద్యశాలలు, ఇతర ధార్మిక సంస్థలు | 1,152 | 1,393 | 1,721 | 1,192 | **1,195** |
| స్వయంపాలిత సంస్థలు | – | – | – | 1,473 | **2,180** |
| సహకార సంస్థలు | – | – | – | 52 | **117** |
| ఇతర సంస్థలు[13] | 3,436 | 3,965 | 4,538 | 5,390 | **5,752** |
| మొత్తం | **24,807** | **19,842** | **22,914** | **33,010** | **34,820** |
| రెవెన్యూ వ్యయంలో ఈ ఆర్థిక సాయం శాతం | **40.11** | **31.27** | **29.18** | **36.50** | **33.90** |

*మూలం : ఆర్థిక పద్దులు*

స్థానిక సంస్థలకు, ఇతర సంస్థలకు 2012-13 సంవత్సరంలో గ్రాంటులు, ఋణాలు, ఇంకా ఇతర రూపాలలో అందచేసిన ఆర్థిక సాయం మొత్తం నిరుటిమీద ₹ 1,810 కోట్లు పెరిగింది. గత సంవత్సరం కన్నా ఇది 5.48 శాతం ఎక్కువ. ఇది రెవెన్యూ వ్యయంలో 34 శాతం ఉంటుంది. ఈ గ్రాంటులు ప్రధానంగా *ఇందిరమ్మ* పెన్షన్లకు (₹ 1,786 కోట్లు), *డ్వాక్రా* మహిళలకు వడ్డీలేని ఋణాల కోసం (₹ 826 కోట్లు), *ఎన్ఆర్‌హెచ్ఎం* కోసం (₹ 507 కోట్లు), రాజీవ్ విద్యా మిషన్‌కు (₹ 666 కోట్లు), విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల పంపిణీకి (₹ 719 కోట్లు), బలహీన వర్గాలకు '*ఇందిరమ్మ*' ఇళ్లకు (₹ 384 కోట్లు) అందచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం 29 విధులకుగాను పదింటిని పంచాయతీరాజ్ సంస్థలకు బదిలీ చేసింది. అదే విధంగా పట్టణ స్థానిక సంస్థలకు కూడా 18 విధులలో 17 విధులను బదిలీ చేసింది.

---

[13] ఇతర సంస్థలలో, ఈ ఏడాది అడ్‌హక్‌గ్రాంటు, వన్‌టైమ్‌గ్రాంటు పొందిన సంస్థలున్నాయి

## 1.10 ఖర్చుల నాణ్యత

### 1.10.1 ప్రజావ్యయం చాలుబడి

మానవ వనరుల వికాసం కోసం, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఆరోగ్యం వంటి కీలక సామాజిక సేవలపై ఖర్చును పెంచుకోవాల్సి ఉంది. ఒక రంగంలో వ్యయం, మొత్తం వ్యయంతో పోల్చినప్పుడు జాతీయ సగటు కన్నా తక్కువగా ఉంటే ఆ రంగంలో ద్రవ్యప్రాధాన్యత తక్కువ స్థాయిలో ఉన్నట్లు భావించాలి. 2012-13 లో అభివృద్ధి వ్యయం, సాంఘిక వ్యయం, క్యాపిటల్ వ్యయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ద్రవ్యప్రాధమ్యాలను పట్టిక **1.16** లో విశ్లేషించడమైంది.

**పట్టిక 1.16 : 2009-10 మరియు 2012-13 లలో రాష్ట్ర ద్రవ్య ప్రాధమ్యాలు**

(శాతంలో)

| రాష్ట్ర ద్రవ్య ప్రాధమ్యాలు | ఎఇ/జిఎస్‌డీపీ | డీఇ#/ఎఇ | ఎస్ఎస్ఇ/ఎఇ | సీఇ/ఎఇ | విద్య/ఎఇ | ఆరోగ్యం/ఎఇ |
|---|---|---|---|---|---|---|
| * 2009-10 లో సాధారణ వర్గం రాష్ట్ర సగటు (నిష్పత్తి) | 17.06 | 66.05 | 35.73 | 14.96 | 16.19 | 4.24 |
| 2009-10 లో ఆంధ్రప్రదేశ్ సగటు (నిష్పత్తి) | 16.53 | 72.53 | 35.28 | 17.50 | 10.76 | 4.33 |
| * 2012-13 లో సాధారణ వర్గం రాష్ట్ర సగటు (నిష్పత్తి) | 15.93 | 65.79 | 32.77 | 13.23 | 17.23 | 4.47 |
| 2012-13 లో ఆంధ్రప్రదేశ్ సగటు (నిష్పత్తి) | 16.33 | 72.47 | 37.65 | 12.44 | 13.70 | 4.54 |

* సగటు నిష్పత్తిని గోవా మినహా మిగిలిన 16 రాష్ట్రాల (మొత్తం 17 కిగాను) సమాచారం ఆధారంగా లెక్కించడమైంది.
ఎఇ : మొత్తం వ్యయం; డీఇ : అభివృద్ధి వ్యయం; ఎస్ఎస్ఇ : సామాజిక రంగంపై వ్యయం; సీఇ : క్యాపిటల్ వ్యయం.
# అభివృద్ధి వ్యయంలో అభివృద్ధి రెవెన్యూ వ్యయం, అభివృద్ధి క్యాపిటల్ వ్యయం, చెల్లించిన ఋణాలు, అడ్వాన్సులు ఉన్నాయి.

*మూలం : ఆర్థిక పద్దులు; రాష్ట్ర స్థూల ఉత్పత్తికి సంబంధించిన సమాచారం రాష్ట్ర అర్థ-గణాంక సంచాలకుల కార్యాలయం నుండి పొందినది.*

ఆంధ్రప్రదేశ్‌ను సాధారణ వర్గం రాష్ట్రాల (జీసీఎస్)తో పోల్చగా ఈ దిగువ విషయాలు తెలిశాయి :

- 2009-10, 2012-13 సంవత్సరాలలో మొత్తం వ్యయంలో అభివృద్ధి వ్యయం నిష్పత్తి సాధారణ వర్గం రాష్ట్రాల సగటు కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉంది.
- 2009-10 లో రాష్ట్రం సామాజిక రంగంపై చేసిన ఖర్చు మొత్తం వ్యయంలో శాతంగా సాధారణ వర్గం రాష్ట్రాలకన్నా తక్కువగా ఉంది. ఐతే, 2012-13 లో ఇది సాధారణ వర్గం రాష్ట్రాల సగటుకన్నా ఎక్కువగా ఉంది. విద్యపై చేసిన వ్యయం 2012-13 లో మెరుగుపడినాగానీ సాధారణ వర్గం రాష్ట్రాల సగటు కన్నా తక్కువగానే ఉన్నది. ఈ రెండు సంవత్సరాలలోనూ ఆరోగ్యంపై ఖర్చుల స్థాయి పోల్చతగినదిగానే ఉన్నది.
- క్యాపిటల్ వ్యయం వాటా (17.50 శాతం) 2009-10 లో సాధారణ వర్గం రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉంది. ఇది ఈ 2012-13 లో తగ్గింది.


### 1.10.2 ఖర్చుల వినియోగపు సమర్థత

ప్రణాళికలలో సామాజిక ఆర్థికాభివృద్ధి పనులపై ప్రభుత్వ వ్యయానికున్న ప్రాధాన్యత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాలు తగు వ్యయ హేతుబద్ధీకరణ చర్యలు చేపట్టి, కోర్ పబ్లిక్ గూడ్స్, మెరిట్ గూడ్స్‌ను[14] సమకూర్చటంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాల్సిన అవసరముంది. అభివృద్ధి వ్యయం[15] కోసం కేటాయింపులను పెంచడమే కాకుండా, క్యాపిటల్ వ్యయం మరియు మొత్తం వ్యయం (మరియు/ లేదా జీఎస్‌డీపీ) ల నిష్పత్తి, దీనికి సరితూగేలా ప్రస్తుతం ఉన్న సామాజిక, ఆర్థిక సేవల ఆపరేషన్-నిర్వహణ (ఓ&ఎమ్) పై చేస్తున్న రెవెన్యూ వ్యయం వాటాలు కూడా ఖర్చుల వినియోగపు సమర్థతను

[14] పారిభాషిక పదకోశం చూడండి
[15] పారిభాషిక పదకోశం చూడండి

ప్రతిబింబిస్తాయి. మొత్తం ఖర్చు (మరియు/ లేదా జీఎస్‌డీపీ) తో ఈ అంశాల నిష్పత్తి ఎంత ఎక్కువగా ఉంటే ఖర్చుల నాణ్యత అంత మెరుగ్గా ఉన్నట్లు అర్థం. ఈ ఏడాది రాష్ట్రం మొత్తం వ్యయాన్ని బడ్జెట్ అంచనాలతోనూ, గత సంవత్సరాల వ్యయాలతోనూ పోలిస్తే అభివృద్ధి వ్యయాల ధోరణులను **చార్టు 1.10** లో చూపడమైంది.

**చార్టు 1.10 : అభివృద్ధి వ్యయం**




*మూలం : ఆర్థిక పద్దులు*

2012-13లో మొత్తం అభివృద్ధి వ్యయం నిరుటి కంటే ₹ 9,516 కోట్లు (12 శాతం) పెరిగి, మొత్తం వ్యయంలో 72 శాతం ఉంది. అభివృద్ధి రెవెన్యూ వ్యయం గత సంవత్సరంకంటే ₹ 9,154 కోట్ల మేర పెరిగింది. సాంఘిక సేవలు, ఆర్థిక సేవలకు సంబంధించిన అన్ని అంశాల లోనూ ఈ పెరుగుదల నమోదు అయ్యింది. ఇది మొత్తం వ్యయంలో 56 నుండి 57 శాతం వరకు ఉంది.

ఈ సంవత్సరం అభివృద్ధి క్యాపిటల్ వ్యయం నిరుటి కంటే ₹ 1,299 కోట్లు (తొమ్మిది శాతం) పెరగగా, అభివృద్ధి లోన్లు, అడ్వాన్సులు ₹ 937 కోట్లు (19.68 శాతం) తగ్గాయి. అభివృద్ధి క్యాపిటల్ వ్యయంలో పెరుగుదల ప్రధానంగా ఆర్థిక సేవలలో (₹ 1,056 కోట్లు) రోడ్లు, భవనాల (₹ 907 కోట్లు) కింద ఉన్నది. 2012-13 లో మొత్తం వ్యయంలో సాంఘిక సేవల వాటా 35 శాతంగానూ, ఆర్థిక సేవల వాటా 34 శాతంగానూ ఉన్నది.

ఎంపిక చేసిన కొన్ని సామాజిక, ఆర్థిక సేవల నిర్వహణపై క్యాపిటల్ ఖర్చు, రెవెన్యూ ఖర్చులోని అంశాల వివరాలు **పట్టిక 1.17** లో ఉన్నాయి.

**పట్టిక 1.17 : ఎంపిక చేసిన కొన్ని సామాజిక, ఆర్థిక సేవలపై ఖర్చుల వినియోగంలో సమర్థత**

**(శాతంలో)**

| సామాజిక/ఆర్థిక మౌలిక వసతులు | 2011-12 | | | 2012-13 | | |
|---|---|---|---|---|---|---|
| | టీఈ తో సీఈ నిష్పత్తి | ఆర్‌ఈ లో వాటా | | టీఈ తో సీఈ నిష్పత్తి | ఆర్‌ఈ లో వాటా | |
| | | ఎస్ &డబ్ల్యూ | ఓ&ఎమ్ | | ఎస్ &డబ్ల్యూ | ఓ&ఎమ్ |
| సామాజిక సేవలు (ఎస్ఎస్) | | | | | | |
| సాధారణ విద్య | 0.80 | 73.86 | 0.10 | 1.67 | 80.49 | 0.10 |
| ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం | 1.45 | 44.76 | 0.39 | 1.51 | 56.88 | 0.60 |
| నీటి సరఫరా, పారిశుధ్యం, గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి | 4.45 | 22.29 | 0.39 | 6.69 | 26.31 | 0.53 |
| **మొత్తం (ఎస్ఎస్)** | **2.13** | **39.59** | **0.16** | **2.51** | **45.26** | **0.26** |
| ఆర్థిక సేవలు (ఈఎస్) | | | | | | |
| వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలు | 1.81 | 24.37 | 1.99 | 0.26 | 33.63 | 2.04 |
| నీటిపారుదల, వరదల నియంత్రణ | 61.00 | 5.87 | 11.41 | 54.54 | 4.07 | 9.73 |
| విద్యుచ్ఛక్తి, ఇంధనం | 0.74 | 0.35 | 0.12 | 1.43 | 0.37 | 0.08 |
| రవాణా | 42.37 | 7.00 | 74.31 | 49.50 | 1.53 | 64.90 |
| **మొత్తం (ఈఎస్)** | **36.47** | **12.19** | **10.21** | **33.22** | **12.25** | **9.82** |
| **మొత్తం (ఎస్ఎస్ + ఈఎస్)** | **18.43** | **29.46** | **3.88** | **17.69** | **32.02** | **4.10** |

టీఈ: మొత్తం వ్యయం; సీఈ : క్యాపిటల్ వ్యయం; ఆర్‌ఈ: రెవెన్యూ వ్యయం; ఎస్&డబ్ల్యూ: జీతాలు మరియు వేతనాలు;
ఓ&ఎమ్: సంబంధిత రంగాలలో ఆపరేషన్ మరియు నిర్వహణ.

*మూలం : ఆర్థిక పద్దులు*

ఆర్థిక సేవలపై మొత్తం వ్యయంలో క్యాపిటల్ వ్యయం నిష్పత్తి నిరుటిమీద 3.25 శాతం తగ్గింది. సామాజిక సేవల కింద పెరుగుదల నామమాత్రంగా ఉన్నది. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో క్యాపిటల్ వ్యయానికి తక్కువ ప్రాధాన్యత నివ్వటాన్ని ఇది సూచిస్తోంది. సాధారణ విద్య, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమం, నీటి సరఫరా-పారిశుధ్యం అంశాల కింద సామాజిక సేవలపై క్యాపిటల్ వ్యయం ఆ రంగంలోని మొత్తం వ్యయంలో 2.51 శాతం మాత్రమే. సామాజిక రంగంలోని నిర్దిష్ట కార్యక్రమాలకు నిధులను సకాలంలో విడుదల చేయకపోవటమూ, అసలే ఇవ్వకపోవటమూ జరిగింది. ఫలితంగా, **అధ్యాయం-2**లో వివరించిన విధంగా నిధులను కేటాయించిన ప్రయోజనాలు నెరవేరలేదు. ఈ రంగాలలో ఆపరేషన్ - నిర్వహణ ఖర్చు నిరుటిమీద 0.22 శాతం పెరిగింది.

*ఆయా శాఖలు తమ అవసరాలకు తగినట్లు ఖర్చులు చేసేందుకు వీలుగా కీలకమైన కార్యక్రమాలకు నిధుల లభ్యత ఉండే విధంగా 2011-12 నుంచి గ్రీన్ ఛానెల్[16] విధానం ప్రవేశపెట్టి సామాజిక రంగంలోని పథకాలకు నిధులను సకాలంలో విడుదల చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది (2013 డిశంబరు). ఐతే, గ్రీన్ ఛానెల్ విధానంలోకి వచ్చిన పలు కార్యక్రమాలకు సంబంధించి మిగుళ్ళు ఇంకా పెద్ద మొత్తంలో కొనసాగుతున్నాయి.*

*రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం స్కాలర్‌షిప్పులు, ఫీజుల రీఇంబర్స్‌మెంట్ రూపేణా చేసిన ₹ 4,603.46 కోట్ల వ్యయం విద్యా శాఖలలో కాకుండా సంక్షేమ శాఖలలో నమోదు అవుతున్నట్లు కూడా ప్రభుత్వం బదులిచ్చింది.*

## 1.11 ప్రభుత్వం చేసిన ఖర్చులు, పెట్టుబడులపై ఆర్థిక విశ్లేషణ

ద్రవ్య బాధ్యతల చట్టాన్ని అమలు చేయటం మొదలుపెట్టిన తర్వాతి కాలంలో, రాష్ట్ర ప్రభుత్వం తన ద్రవ్యలోటును స్వల్ప స్థాయిల్లో ఉంచుతూ మార్కెటు ఆధారిత వనరుల పైనే పూర్తిగా ఆధారపడే క్రమంలో తన పెట్టుబడులపై తగిన ప్రతిఫలం వచ్చేలాగానూ, ఋణాల రూపంలో తెచ్చిన నిధులపై చేసే ఖర్చు భారాన్ని ఆ ప్రతిఫలం నుండే రాబట్టుకునే లాగానూ చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ ఏడాదిలోనూ, గత సంవత్సరాల్లోనూ ప్రభుత్వ పెట్టుబడులు, ఇతర క్యాపిటల్ ఖర్చులపై విస్తృతమైన ఆర్థిక విశ్లేషణను ఈ విభాగంలో ఇవ్వడమైంది.

### 1.11.1 సాగునీటి ప్రాజెక్టుల ఆర్థిక ఫలితాలు

రాష్ట్రంలో పలు భారీ సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాగానీ 1986-87 నుంచీ ప్రభుత్వం వాటి ఆర్థిక ఫలితాలను[17] వెల్లడించలేదు.

### 1.11.2 అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు

అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులలో నిధులు స్తంభించిపోవటం ఖర్చులలోని నాణ్యత లేమిని సూచిస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం 2013 మార్చి 31 నాటికి పూర్తి కావలసిన 528 ప్రాజెక్టులు, పనులు ఆ రోజుకి పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులు, పనులపై 2013 మార్చి 31 నాటికి మొత్తం ₹ 71,595 కోట్లు ఖర్చయ్యింది. (గత సంవత్సరం ఖర్చు ₹ 49,516 కోట్లు). ఇంతేకాక, అసంపూర్తిగా ఉన్న మొత్తం 528 ప్రాజెక్టులు, పనులలో ప్రభుత్వం 53 ప్రాజెక్టులు, పనుల తొలి అంచనాలను సవరించి ₹ 57,554 కోట్లకు పెంచింది. ఈ ప్రాజెక్టులు, పనులను సకాలంలో పూర్తి చేయకపోవటంతో ఖర్చు పెరగటమే కాకుండా ఆశించిన ప్రయోజనాలు చాలా కాలంగా రాష్ట్రానికి ఒనగూరడం లేదు.

కోటి రూపాయల కంటే ఎక్కువ ఖర్చుతో కూడిన వాటిలో, అసంపూర్తిగా మిగిలిన ప్రాజెక్టుల వివరాలు, శాఖలవారీగా **పట్టిక 1.18**లో ఇవ్వడమైంది. ఇంకా పూర్తికావలసిన భారీ, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల వివరాలు ***అనుబంధం 1.8***లో ఉన్నాయి.

[16] సంబంధిత శాఖనుంచి అభ్యర్థన రాకుండానే బడ్జెట్ విడుదల ఆదేశాలు ఇవ్వటం గ్రీన్ ఛానెల్ పథకంలోని విధానం. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పాఠశాల విద్య, వైద్య-ఆరోగ్య శాఖలలోని పలు పథకాలకు ఇది వర్తిస్తుంది

[17] 2012-13 సంవత్సరపు ఆర్థిక పద్దులలోని అనుబంధం-IX

**పట్టిక 1.18 : శాఖలవారీగా అసంపూర్ణ ప్రాజెక్టులు/పనుల వివరాలు**

(₹ కోట్లలో)

| పనుల స్వభావం | అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల సంఖ్య | తొలి అంచనా వ్యయం | సవరించిన అంచనా వ్యయం | అదనపు వ్యయం | 2013 మార్చి 31నాటికి మొత్తం వ్యయం |
|---|---|---|---|---|---|
| *నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ* | | | | | |
| జలయజ్ఞం ప్రాజెక్టులు | 72 | 1,28,662 | 1,86,089 | 57,427 (21 ప్రాజెక్టులు) | **69,108** |
| చిన్న తరహా నీటిపారుదల, ఏపీఎస్ఐడీసీ | 61 | 969 | 976 | 7 ( 1 పని ) | **604** |
| *రోడ్లు, వంతెనల శాఖ* | | | | | |
| రోడ్లు, వంతెనలు | 25 | 288 | 326 | 38 ( 8 పనులు) | **148** |
| పీహెచ్ఈడీ | 32 | 938 | 974 | 36 (4 పనులు ) | **800** |
| పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్&ఎస్, ఐసీడీఎస్) | 90 | 1,045 | 1,062 | 17 (14 ప్రాజెక్టులు/పనులు) | **783** |
| ఇతర శాఖలు | 248 | 325 | 354 | 29 (5 పనులు) | **152** |
| **మొత్తం** | **528** | **1,32,227** | **1,89,781** | **57,554** | **71,595** |

*మూలం : శాఖాపరమైన సమాచారం*

*మౌలిక నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసేందుకోసం ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహించి అనేక చర్యలు చేపట్టామనీ, ప్రజా పనుల శాఖలో ఎల్ఓసీ విధానానికి స్వస్తి పలికి బిల్లుల చెల్లింపును ఆన్‌లైన్ విధానంలో పర్యవేక్షించే పద్ధతి అమలు చేస్తున్నామనీ ప్రభుత్వం తెలిపింది (2013 డిశంబరు).*

### 1.11.3 పెట్టుబడులు-ప్రతిఫలం

రాష్ట్ర ప్రభుత్వం 2013 మార్చి 31 నాటికి చట్టబద్ధమైన కార్పొరేషన్లు, ప్రభుత్వ కంపెనీలు, జాయింట్ స్టాకు కంపెనీలు, సహకార సంస్థలలో ₹ 6,210 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. ఈ కార్పొరేషన్లు, కంపెనీలలో పెట్టిన పెట్టుబడిపై వచ్చిన ప్రతిఫలం వివరాలను పట్టిక **1.19** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.19 : పెట్టుబడులపై ప్రతిఫలం**

| పెట్టుబడి/ప్రతిఫలం/ఋణాలపై ఖర్చు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| ఏడాది ముగిసే నాటికి పెట్టుబడి (₹ కోట్లలో) | 5,979 | 6,003 | 6,046 | 6,093 | 6,210 |
| ప్రతిఫలం (₹ కోట్లలో) | 19 | 23 | 39 | 52 | 64 |
| ప్రతిఫలం (శాతం) | 0.32 | 0.38 | 0.65 | 0.85 | 1.03 |
| ప్రభుత్వం తీసుకున్న ఋణాలపై సగటు వడ్డీ రేటు (శాతం) | 7.88 | 7.86 | 7.60 | 7.40 | 7.30 |
| వడ్డీ రేటు, ప్రతిఫలాల మధ్య వ్యత్యాసం (శాతం) | 7.57 | 7.48 | 6.95 | 6.55 | 6.27 |

*మూలం : ఆర్థిక పద్దులు*

ప్రభుత్వం 2012-13 లో వివిధ కార్పొరేషన్లు, కంపెనీలలో పెట్టిన ₹ 6,210 కోట్ల పెట్టుబడులమీద ₹ 64 కోట్ల స్వల్ప ప్రతిఫలం పొందింది. 2008-13 మధ్యకాలంలో పెట్టుబడులమీద సగటు ప్రతిఫలం రేటు 0.65 శాతం కాగా, ఇదే సమయంలో చెల్లించిన సగటు వడ్డీ రేటు 7.6 శాతం.

2013 మార్చి నాటికి 52 కంపెనీలు/కార్పోరేషన్లు (49 ప్రభుత్వ కంపెనీలు, మూడు చట్టబద్ధమైన కార్పోరేషన్లు) పని చేస్తున్నాయి. 2013 సెప్టెంబరు నాటికి పద్దులు ఖరారు అయిన సంవత్సరం వరకూ 14[18] కంపెనీలు/కార్పోరేషన్లు ₹ 972 కోట్ల నష్టాన్ని చవిచూశాయి. పేరుకుపోయిన నష్టం ₹ 5,970 కోట్లు ఉంది. అధిక నష్టాలను చవిచూసిన సంస్థల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ (₹ 3,617 కోట్లు), ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (₹ 1,984 కోట్లు) ఉన్నాయి. ఆరు కంపెనీలు/ కార్పోరేషన్లు మొత్తం మీద ₹ 311 కోట్ల ప్రతికూల నికర మూల్యం కలిగి ఉన్నాయి. 2013 సెప్టెంబరు నాటికి పనిచేస్తున్న 25 ప్రభుత్వరంగ సంస్థలవి 60 పద్దులు ఖరారు కావలసి ఉంది. పనిచేయని 23 కంపెనీలలో ప్రభుత్వం ₹ 81.97 కోట్లు పెట్టుబడిగా పెట్టింది (2013 మార్చి).

రాష్ట్రస్థాయి ప్రభుత్వరంగ సంస్థలలో వాటా మూలధనం రూపంలో భారీగా పెట్టుబడులు పెట్టడంవలన ఆయా సంస్థలనుంచి తగు ప్రతిఫలం ప్రభుత్వ ఖజానాకు లభిస్తుందని ఆశిస్తాము. ఇందుకు విరుద్ధంగా, ఈ సంస్థలలో పెట్టిన పెట్టుబడిమీద సగటు ప్రతిఫలం నామ మాత్రంగానే ఉంటున్నది.

*ఇకమీదట ప్రభుత్వరంగ సంస్థలలోని పెట్టుబడులను సమర్థవంతంగా వినియోగించి నష్టాలను నివారించేందుకు కృషి చేయగలమని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు ప్రజా ప్రయోజనాలకోసం పనిచేస్తున్నవి కాబట్టి వీటిమీద పెట్టుబడులనుంచి ప్రతిఫలం అంచనా వేయటం కష్టమనికూడా పేర్కొంది.*

### 1.11.4 రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లోన్లు, అడ్వాన్సులు

సహకార సంఘాలు, కార్పోరేషన్లు, కంపెనీలలో పెట్టుబడులు పెట్టడంతోపాటు, వీటిలోని పలు సంస్థలకు ప్రభుత్వం లోన్లు, అడ్వాన్సులు కూడా అందజేస్తోంది. ప్రభుత్వానికి రావలసి ఉన్న లోన్లు, అడ్వాన్సుల బకాయిలు, గత ఐదేళ్లలో పరిస్థితి **పట్టిక 1.20** లో ఉన్నాయి.

**పట్టిక 1.20 : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లోన్లపై వచ్చిన సగటు వడ్డీ**

**(₹ కోట్లలో)**

| లోన్ల మొత్తం/వడ్డీ రాబడులు/ఋణాలపై ఖర్చు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 | |
|---|---|---|---|---|---|---|
| | | | | | బడ్జెట్ అంచనాలు | వాస్తవ విలువలు |
| ప్రారంభ నిల్వ | 13,378 | 16,421 | 17,868 | 21,011 | స.లే. | 25,829 |
| ఈ సంవత్సరం ఇచ్చిన మొత్తం | 3,413 | 1,590 | 3,315 | 4,983 | 4,726 | 3,913 |
| ఈ సంవత్సరం వసూలైన మొత్తం | 370 | 143 | 172 | 165 | 245 | 426 |
| **ముగింపు నిల్వ** | **16,421** | **17,868** | **21,011** | **25,829** | స.లే. | 29,316 |
| **ఇందులో**, నిబంధనలు, షరతులు ఖరారైన ఋణాల బకాయిలు | స.లే. | స.లే. | స.లే. | స.లే. | స.లే. | స.లే. |
| నికర పెరుగుదల | 3,043 | 1,447 | 3,142 | 4,818 | 4,481 | 3,487 |
| వడ్డీ రాబడి | 21 | 32 | 60 | 95 | స.లే. | 131 |
| బకాయి ఉన్న లోన్లు, అడ్వాన్సులలో వడ్డీ రాబడుల శాతం | 0.13 | 0.18 | 0.29 | 0.37 | స.లే. | 0.45 |
| బకాయి ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ద్రవ్య బాధ్యతలలో వడ్డీ చెల్లింపుల శాతం | 7.54 | 7.44 | 7.17 | 7.02 | స.లే. | 6.90 |
| వడ్డీ రాబడులు, వడ్డీ చెల్లింపుల మధ్య వ్యత్యాసం (శాతం) | (-)7.41 | (-)7.26 | (-)6.88 | 6.65 | స.లే. | (-)6.45 |

*మూలం : ఆర్థిక పద్దులు    స.లే. : సమాచారం లేదు*

[18] 1. ఏపీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ లిమిటెడ్, 2. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఆఫ్ ఏపీ లిమిటెడ్, 3. దామోదర మినరల్స్ ప్రై లిమిటెడ్, 4. ఆంధ్రప్రదేశ్ తోలు పరిశ్రమల అభివృద్ధి సంస్థ, 5. ది నైజాం షుగర్స్ లిమిటెడ్, 6. ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ లిమిటెడ్, 7. వైజాగ్ అపరెల్ పార్క్ ఫర్ ఎక్స్‌పోర్ట్, 8. విశాఖపట్నం అర్బన్ ట్రాన్స్‌పోర్ట్స్ కంపెనీ లిమిటెడ్, 9. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, 10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, 11. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్, 12. ఏపీ అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, 13. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, 14. ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ లిమిటెడ్

ఋణ వితరణ మొత్తం ₹ 3,913 కోట్లు కాగా, బాకీల వసూళ్ళు ₹ 426 కోట్లు మాత్రమే కావటంతో అప్పుల వసూళ్ళలో గత సంవత్సరంకంటే మెరుగుదల బహుస్వల్పంగా ఉన్నది.

హైదరాబాద్ మహానగర నీటి సరఫరా - మురుగునీటి పారుదల మండలి (₹ 480 కోట్లు), రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ (₹ 1,169 కోట్లు) ఈ సంవత్సరం అధికంగా ఋణాలు పొందాయి. మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలు మొదలైన వాటి నుంచి 2012-13 సంవత్సరాంతానికి ₹ 26,677 కోట్లు వసూలు కావలసి ఉంది. ఇందులో అసలు ₹ 21,002 కోట్లు కాగా వడ్డీ ₹ 5,675 కోట్లు. దీనిలో రెండు సంవత్సరాలకు పైగా బకాయిలో ఉన్న మొత్తం ₹ 18,212 కోట్లు (అసలు : ₹ 13,271కోట్లు, వడ్డీ : ₹ 4,941 కోట్లు). వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పెట్టుబడులు, 2013[19] మార్చి 31 నాటికి ఋణ బకాయిల పూర్తి వివరాల కోసం పలుమార్లు కోరినా, వారు సమాధానమివ్వలేదు. నిజానికి, వివిధ ప్రభుత్వ శాఖలు/సంస్థలకు ఇచ్చిన ₹ 12,148 కోట్ల ఋణాలలో బకాయిలు ఏ మేరకు ఉన్నాయనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంకా రూఢి చేసుకోలేదు. ఆవిధంగా ధృవీకరణ ఇంకా రాని అత్యంత పాత ఋణం 1984-85 నాటిది. 2013 మార్చి 31 నాటికి ఈ విధంగా ఋణ బకాయిల మొత్తాన్ని ఇంకా ధృవీకరించవలసి ఉన్న వాటిలో గృహ నిర్మాణ శాఖ (₹ 7,022 కోట్లు), పట్టణాభివృద్ధి శాఖ (₹ 3,631 కోట్లు) ప్రధానమైనవి.

#### 1.11.4.1 ఋణాలు వసూలు కాకపోవటం

ఋణాలకు సంబంధించిన కొన్ని పద్దులు మచ్చుకు పరిశీలించగా ఈ కింది విషయాలు తెలిశాయి :

- పని చేయని 13 కంపెనీలనుంచి 2012[20] మార్చి 31 నాటికే ₹ 181.41 కోట్ల మేర బాకీలున్నాయి. వీటి వసూలుకు అవకాశాలు తక్కువ.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణ పథకం అమలు కోసం, జీతాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం 1994 ఆగస్టు, 2004 ఆగస్టు నెలల మధ్యన ₹ 12.64 కోట్లు హామీలేని ఋణాలు, ₹ 35.44 కోట్లు హామీతో కూడిన ఋణాలు (మొత్తం ₹ 48.08 కోట్లు) ఇచ్చింది. ఈ బాకీ అలానే ఉన్నది.

లోను లెడ్జర్లు, వసూలు గడువు తేదీలు, అసలు - వడ్డీ వసూళ్ల నెలవారీ నివేదికలు, డిమాండు-వసూలు-బకాయి నివేదికలు, నిరర్థక ఆస్తుల వర్గీకరణ మొదలైన వివరాలు సంస్థలవారీగా, పొందుపరచేందుకు తగిన కేంద్రీకృత సమాచార వ్యవస్థ (డేటాబేస్) ఏదీ ఆర్థిక శాఖ సమకూర్చుకొనలేదు. చట్టబద్ధ కార్పోరేషన్లు, ప్రభుత్వ కంపెనీలు, ఇతర సంస్థల నుంచి రావలసిన బకాయిలను ఈ శాఖ రూఢి చేసుకోవటం లేదు.

*సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సీఎఫ్ఎమ్ఎస్) ను అభివృద్ధి చేస్తున్నామనీ, లోన్లు-అడ్వాన్సులకు సంబంధించిన అన్ని విషయాలనూ ఇది చూసుకుంటుదనీ ప్రభుత్వం చెప్పింది (2013 డిశంబరు).*

### 1.11.5 నగదు నిల్వలు, నగదు నిల్వల పెట్టుబడి

ఈ సంవత్సరం, రాష్ట్ర ప్రభుత్వం ₹ 4,567 కోట్లు భారత ప్రభుత్వ ట్రెజరీ బిల్లులలో పెట్టుబడి పెట్టింది. గత సంవత్సరం ఈ పెట్టుబడి ₹ 3,486 కోట్లు. ఈ సంవత్సరంలో నగదు నిల్వలు, వాటినుంచి ప్రభుత్వం పెట్టిన పెట్టుబడుల వివరాలు పట్టిక **1.21** లో ఉన్నాయి.

[19] అందువలన అందుబాటులో ఉన్న పరిమిత సమాచారం మేరకు ఈ నివేదిక రూపొందించవలసి వచ్చింది

[20] రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలేవీ 2012-13 సంవత్సరానికి తమ పద్దులు ఖరారు చేయలేదు

పట్టిక 1.21 : నగదు నిల్వలు - వాటి పెట్టుబడి

(₹ కోట్లలో)

| | 2012 ఏప్రిల్ 1 నాటికి ప్రారంభ నిల్వ | 2013 మార్చి 31 నాటికి ముగింపు నిల్వ |
|---|---|---|
| (ఎ) సాధారణ నగదు నిల్వ - | | |
| ట్రెజరీల్లో నిల్వ | — | — |
| రిజర్వు బ్యాంకులో పెట్టిన డిపాజిట్లు | 401.03 | -565.60 |
| ఇతర బ్యాంకుల్లో పెట్టిన డిపాజిట్లు | 1.34 | 1.34 |
| రెమిటెన్సెస్ ఇన్ ట్రాన్సిట్-లోకల్ | 4.97 | 4.97 |
| మొత్తం | 407.34 | -559.29 |
| నగదు నిల్వ పెట్టుబడి ఖాతాలో చేసిన మదుపు | 3,486.20 | 4,567.43 |
| మొత్తం (ఎ) | 3,893.54 | 4,008.14 |
| (బి) ఇతర నగదు నిల్వలు, పెట్టుబడులు | | |
| ప్రజా పనుల శాఖాధికారులు, అటవీ శాఖాధికారులు, జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్న నగదు | 0.91 | 0.91 |
| శాఖాధికారుల వద్ద ఆకస్మిక ఖర్చుల కోసం ఉన్న పర్మనెంట్ అడ్వాన్సులు | 1.42 | 1.42 |
| కేటాయించిన నిధులు నుంచి పెట్టుబడి | 5,426.03 | 5,151.04 |
| మొత్తం (బి) | 5,428.36 | 5,153.37 |
| పూర్తి మొత్తం (ఎ)+ (బి) | 9,321.90 | 9,161.51 |

*మూలం : 2012-13 సంవత్సరపు ఆర్థిక పద్దులు*

మార్కెట్ ఋణాలపై చెల్లించే సగటు వడ్డీరేటు 7.30 శాతం కాగా, 2012-13 లో నగదు నిల్వల నుంచి పెట్టిన పెట్టుబడుల నుండి 4.82 శాతం చొప్పున, ప్రత్యేకించిన నిధుల నుంచి పెట్టిన పెట్టుబడుల నుండి 7.37 శాతం చొప్పున వడ్డీ లభించింది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఎలాంటి వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులూ, ఓవర్ డ్రాఫ్టులూ తీసుకోకుండా భారతీయ రిజర్వు బ్యాంకువద్ద రోజువారీ కనీస నగదునిల్వ ₹ 3.32 కోట్లు ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ నగదునిల్వ 2012-13 సంవత్సరాంతానికి గత ఏడాది మీద ₹ 160 కోట్లు (1.72 శాతం) తగ్గింది.

### 1.11.6 కన్సాలిడేటెడ్ సింకింగ్ ఫండ్ (ఏకీకృత నిక్షిప్త నిధి)

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బహిరంగ మార్కెట్ ఋణాలు తీర్చేందుకు వీలుగా ఒక ఏకీకృత నిక్షిప్త నిధిని 1999-2000 లో ఏర్పాటు చేశారు. పన్నెండవ ఆర్థిక సంఘం సిఫార్సులు, ఇంకా ఈ పథకం కింద 2010 జనవరిలో సవరించిన విధివిధానాల ప్రకారం ప్రతిఏటా రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం చివరన మిగిలి ఉన్న బకాయిల మీద 0.5 శాతం ఈ విధంగా జమ చేయాలి. భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం 2012 మార్చి 31 నాటికి బాకీ ఉన్న ఋణాల మొత్తం ₹ 1,50,512 కోట్లు. నిక్షిప్త నిధికి 2012-13 సంవత్సరంలో ₹ 752.56 కోట్లు జమచేయవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ₹ 691.87 కోట్లు మాత్రమే జమ చేసింది. దీనివలన రెవెన్యూ మిగులును ₹ 60.69 కోట్ల మేర ఎక్కువచేసి చూపినట్లైంది.

*నిక్షిప్త నిధికి జమ చేయుటలో లోటు జరగలేదని ప్రభుత్వం వాదించింది (2013 డిశంబరు). ఈ నిధికి ₹ 671.79 కోట్లు జమ చేయవలసి ఉండగా ₹ 691.87 కోట్లు జమ చేసినట్లు తెలిపింది. ఆర్థిక పద్దుల ప్రకారం 2012 మార్చి 31 నాటికి బకాయిలు ₹ 1,50,512 కోట్లు కానీ ప్రభుత్వం చెప్పిన ₹ 1,34,358.53 కోట్లు కాదు. కనుక ఈ సమాధానం సరికాదు.*

### 1.11.7 రిజర్వ్ ఫండ్లు

నిర్దిష్ట, నిశ్చిత ప్రయోజనాల కోసం రిజర్వ్ ఫండ్లు ఏర్పాటుచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధుల నుండి గ్రాంటుల ద్వారా వీటికి సొమ్ము జమచేస్తుంటారు. ఈ ఫండ్లలో 2013 మార్చి 31 నాటికి ₹ 7,459.46 కోట్లు నిల్వ ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ₹ 5,151.04 కోట్లు (69 శాతం) పెట్టుబడి పెట్టింది. ₹ 319.97 కోట్ల మొత్తం వాడుకలో లేని 34 ఫండ్లలో 2001-02 నుంచి నిరుపయోగంగా ఉన్నాయి. ఈ మొత్తాన్ని తిరిగి సంచితనిధికి జమ చేసేందుకు చర్యలు తీసుకొనవలసి ఉంది.

## 1.12 ఆస్తులు-అప్పులు

### 1.12.1 ఆస్తులు, అప్పుల పెరుగుదల, కూర్పు


ప్రభుత్వ పద్దుల నిర్వహణకు సంబంధించిన ప్రస్తుత విధానంలో ప్రభుత్వ అధీనంలో ఉన్న భూములు, భవనాల వంటి స్థిరాస్తులను సమగ్రంగా పద్దుల్లో చూపడం జరగదు. ఐతే ప్రభుత్వ ఆర్థిక బాధ్యతలనూ, చేసిన ఖర్చుల ద్వారా సమకూర్చుకొన్న ఆస్తులను ప్రభుత్వ పద్దుల్లోకి తీసుకోవడం జరుగుతోంది. 2013 మార్చి 31 నాటికి ప్రభుత్వ ఆస్తులు - అప్పుల సంక్షిప్త వివరాలను 2012 మార్చి 31 నాటి స్థితితో పోలుస్తూ ***అనుబంధం 1.9*** లో ఇవ్వడమైంది. అప్పుల జాబితాలో ముఖ్యంగా అంతర్గత ఋణాలు, భారత ప్రభుత్వం నుండి పొందిన లోన్లు, అడ్వాన్సులు, ప్రజా పద్దులు - రిజర్వ్ నిధుల కింద రాబడులు ఉంటాయి. ఆస్తులలో ప్రధానంగా క్యాపిటల్ పరివ్యయం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లోన్లు, అడ్వాన్సులు, నగదు నిల్వలు ఉంటాయి.

రాష్ట్ర ఎఫ్ఆర్బీఎమ్ చట్టంలో నిర్వచించిన ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వపు మొత్తం అప్పులంటే - రాష్ట్ర సంచిత నిధి, రాష్ట్ర ప్రజాపద్దుల కింద అప్పులు. ఇంకా ప్రభుత్వరంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజనార్థం ఏర్పరచిన సాధనాల (స్పెషల్ పర్పస్ వెహికల్స్) ఋణాలు, రాష్ట్ర బడ్జెట్ల నుండి అసలు మరియు/లేదా వడ్డీ చెల్లించాల్సిన గ్యారంటీలు, అలాంటి ఇతర ఆర్థిక సాధనాలు కూడా ఉంటాయి.

### 1.12.2 ద్రవ్య బాధ్యతలు


రాష్ట్ర ప్రభుత్వం తీర్చాల్సి ఉన్న ద్రవ్య బాధ్యతల సరళిని ***అనుబంధం 1.6*** లో చూపడమైంది. ఈ ఏడాది ద్రవ్య బాధ్యతల కూర్పు చార్టు **1.11** లోనూ, గత ఏడాది ద్రవ్య బాధ్యతల కూర్పు చార్టు **1.12** లోనూ ఉన్నాయి.

**చార్టు 1.11 : మార్చి 2012 నాటికి తీర్చాల్సి ఉన్న ద్రవ్య బాధ్యతలు (₹ కోట్లలో)**




*మూలం : ఆర్థిక పద్దులు 2011-12*

**చార్టు 1.12 : మార్చి 2013 నాటికి తీర్చాల్సి ఉన్న ద్రవ్య బాధ్యతలు (₹ కోట్లలో)**




*మూలం : ఆర్థిక పద్దులు 2012-13*

రాష్ట్ర ప్రభుత్వపు మొత్తం ద్రవ్య బాధ్యతలు 2012-13 సంవత్సరాంతానికి ₹ 1,69,084 కోట్లు. ఇవి గత సంవత్సరం (₹ 1,50,512 కోట్లు) కంటే ₹ 18,572 కోట్లు (12 శాతం) ఎక్కువగానూ రెవెన్యూ రాబడులకు 1.62 రెట్లుగానూ ఉన్నాయి.

ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్వచించిన విధంగా లెక్కిస్తే ఈ ఏడాది ముగిసే నాటికి ద్రవ్య బాధ్యతల మొత్తం ₹ 1,69,084 కోట్లు. ఇది జీఎస్‌డీపీలో 22.67 శాతం ఉంది. ద్రవ్య బాధ్యతలు 2014-15 సంవత్సరాంతానికి జీఎస్‌డీపీలో 25 శాతానికి తీసుకురావాలని పదమూడవ ఆర్థిక సంఘం సూచించింది. ఋణభారాన్ని తగ్గించుకోవడానికీ, వదిలించు కోవడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో చెప్పిన విధంగా నిక్షిప్త నిధి (సింకింగ్ ఫండ్), పూచీ విమోచన నిధి (గ్యారెంటీ రిడెంప్షన్ ఫండ్) లను ఏర్పాటు చేసింది. భారతీయ రిజర్వు బ్యాంకు నిర్దేశించిన రేట్ల ప్రకారం వీటిలో నిధులను జమ చేస్తూ వస్తోంది (సింకింగ్ ఫండ్‌కు తప్ప - పేరా 1.11.6 చూడండి).

### 1.12.3 గ్యారంటీలస్థితి - ఋణబాధ్యతలుగా మారే అవకాశం

రాష్ట్ర ప్రభుత్వం పూచీ ఇచ్చిన ఋణగ్రహీతలు ఋణాలను తిరిగి చెల్లించని పక్షంలో ఆ గ్యారంటీలు రాష్ట్ర సంచితనిధిపై ఋణ బాధ్యతలుగా మారుతాయి. ఏదైనా ఒక ఏడాదిలోని వార్షిక ఇంక్రిమెంటల్ గ్యారంటీల మొత్తం అంతకుముందు ఏడాదిలోని మొత్తం రెవెన్యూ రాబడుల్లో 90 శాతం మించకూడదని రాష్ట్ర ప్రభుత్వం తన ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలోనే పరిమితి విధించుకుంది. పూచీ విముక్తి నిధిని (గ్యారంటీ రిడెంప్షన్ ఫండ్) 2002-03లో ఏర్పాటు చేసింది. ఈ సంవత్సరం ₹ 70 కోట్లను ఈ నిధికి జమ చేసింది. 2013 మార్చి 31 నాటికి ఉన్న మొత్తం ముగింపు నిల్వ ₹ 783 కోట్లను ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టింది.

ఆర్థిక పద్దులలోని 9వ స్టేట్‌మెంట్ ప్రకారం గత ఐదేళ్ళకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన గరిష్ఠ మొత్తాలు, అందులో ఇప్పటికీ మిగిలి ఉన్న గ్యారంటీ మొత్తాల వివరాలు పట్టిక **1.22** లో ఉన్నాయి.

**పట్టిక 1.22: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు**

**(₹ కోట్లలో)**

| గ్యారంటీలు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| పూచీ ఇచ్చిన గరిష్ఠ మొత్తం | 29,990 | 20,324 | 29,554 | 23,543 | 38,084 |
| మిగిలి ఉన్న పూచీలు | 15,239 | 13,135 | 12,290 | 12,286 | 14,857 |
| మొత్తం రెవెన్యూ రాబడుల్లో పూచీ ఇచ్చిన గరిష్ఠ మొత్తపు శాతం | **47.71** | **31.42** | **36.49** | **25.17** | **36.68** |

*మూలం: ఆర్థిక పద్దులు*

ఈ ఏడాది 35 సంస్థలకు పూచీ ఇచ్చిన గరిష్ఠ మొత్తం ₹ 38,084 కోట్లుకాగా, ఇది ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం నిర్దేశించిన విధంగా నిరుటి రెవెన్యూ వసూళ్ళ (₹ 93,554 కోట్లు) లో 90 శాతం పరిమితికి లోబడే ఉంది. 2012-13 సంవత్సరాంతానికి పూచీ ఇచ్చిన గరిష్ఠ మొత్తం గత సంవత్సరం కంటే ₹ 14,541 కోట్లు పెరిగింది. విద్యుత్ విభాగంలో (₹ 2,548 కోట్లు), రాష్ట్ర ఆర్థిక సంస్థలో (₹ 224 కోట్లు), మునిసిపాలిటీలు, స్థానికసంస్థలు, విశ్వవిద్యాలయాలలో (₹ 295 కోట్లు) ప్రధానంగా పెరుగుదల ఉంది.

ప్రస్తుత సంవత్సరంలో, సహకార సంస్థలనుండి ₹ 0.13 కోట్లు, రాష్ట్ర ఆర్థిక సంస్థ నుండి ₹ నాలుగు కోట్లు గ్యారంటీ కమీషను రూపేణా ప్రభుత్వానికి లభించగా, ఇంకా ₹ 24.70 కోట్లు వివిధ సంస్థలనుండి రావలసి ఉంది.

### 1.12.4 బడ్జెట్‌లో వెల్లడించని ఋణాలు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ఋణాలు భారత రాజ్యాంగపు 293 వ అధికరణకు లోబడి ఉంటాయి. ***అనుబంధం 1.9*** లో చూపిన ద్రవ్య బాధ్యతలే కాకుండా, ప్రభుత్వ కంపెనీలు/కార్పొరేషన్లు తీసుకున్న లోన్లకు కూడా రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. రాష్ట్ర ప్రణాళికా కార్యక్రమాల అమలు కోసం, ఈ కంపెనీలు/కార్పొరేషన్లు మార్కెట్ నుండి, ఆర్థిక సంస్థల నుండి అప్పులు తీసుకుంటాయి. అయితే ఈ వివరాలు బడ్జెట్లో పొందుపరచటం లేదు. ఈ కార్యక్రమాలకు నిధులను ఆ కంపెనీ లేదా కార్పొరేషన్ బడ్జెట్ నుండి ఖర్చుచేయటం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవానికి ఈ ఋణాలు చాలామటుకు చివరికి రాష్ట్ర ప్రభుత్వపు ద్రవ్య బాధ్యతలుగా మారుతాయి. ఆ విధంగా ఇవి బడ్జెట్ వెలుపలి ఋణాలుగా పరిణమిస్తాయి.

సర్దుబాటు బాండ్ల ద్వారానూ, ఇతర మార్గాలలోనూ 2001-2012 మధ్య కాలంలో వివిధ ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు తీసుకున్న బడ్జెటేతర ఋణం ₹ 16,607 కోట్లకు గానూ (ఏపీపీఎఫ్సీ : ₹ 13,656 కోట్లు, ఏపీఎస్ఆర్టీసీ: ₹ 720 కోట్లు, ఏపీట్రాన్స్‌కో: ₹ 2,231 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం అసలు రూపేణా ₹ 8,963 కోట్లు (ఏపీపీఎఫ్సీ : ₹ 7,727 కోట్లు, ఏపీఎస్ఆర్టీసీ: ₹ 292 కోట్లు, ఏపీట్రాన్స్‌కో: ₹ 944 కోట్లు) గత సంవత్సరాల వడ్డీపరంగా ₹ 6,376 కోట్లు (ఏపీపీఎఫ్సీ: ₹ 6,260 కోట్లు, ఏపీట్రాన్స్‌కో: ₹ 116 కోట్లు) చెల్లించింది. ఇంకా చెల్లించవలసిన బాకీ ₹ 7,644 కోట్లు (ఏపీపీఎఫ్సీ: ₹ 5,929 కోట్లు, ఏపీఎస్ఆర్టీసీ: ₹ 428 కోట్లు, ఏపీట్రాన్స్‌కో: ₹ 1,287 కోట్లు) ఉన్నది.

2013 మార్చి ముగిసేనాటికి రాష్ట్ర ప్రభుత్వం అప్పులు ₹ 1,91,585 కోట్లు. ఇందులో ద్రవ్య బాధ్యతలు ₹ 1,69,084 కోట్లు, బడ్జెటేతర ఋణాలు ₹ 7,644 కోట్లు, వడ్డీతో కలిపి మిగిలి ఉన్న గ్యారంటీలు ₹ 14,857 కోట్లు ఉన్నాయి. జీఎస్‌డీపీతో వీటి నిష్పత్తి 25.69 శాతం ఉంది. ఇది 2012-13 సంవత్సరానికి ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో నిర్దేశించిన 28.90 శాతం పరిమితి కన్నా తక్కువ.

ఈ సంవత్సరం అప్పులు తీర్చటం కోసం ప్రజాఋణం కింద ₹ 168 కోట్లు చెల్లించారు (ఏపీపీఎఫ్సీ).

## 1.13 ఋణాలను భరించే సామర్థ్యం

రాష్ట్ర ప్రభుత్వపు అప్పుల పరిమాణంతో పాటుగా ప్రభుత్వానికి ఋణాలను భరించే సామర్థ్యం[21] ఏ మేరకు ఉందో తెలియజేసే వివిధ సూచికలను కూడా విశ్లేషించడం అవసరం. ఋణ స్థిరీకరణ[22], ఋణాలు కాని రాబడులు[23] ఎంత మేరకు సరిపోతాయి, ఋణాల ద్వారా సమీకరించుకున్న నిధుల నికర లభ్యత[24], వడ్డీ చెల్లింపుల భారం (వడ్డీ చెల్లింపులు, రెవెన్యూ రాబడుల మధ్య నిష్పత్తితో లెక్కించినది), రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల మెచ్యూరిటీ ప్రొఫైల్ అనే అంశాలపరంగా రాష్ట్ర ప్రభుత్వ ఋణ భరణీయ శక్తిని ఈ విభాగంలో అంచనా వేయడం జరిగింది. 2008-13 మధ్యగల ఐదేళ్ళ కాలానికి సంబంధించి, ఈ సూచికల పరంగా రాష్ట్ర ఋణ భరణీయ సామర్థ్యాన్ని పట్టిక **1.23** లో విశ్లేషించడం జరిగింది.

**పట్టిక 1.23: ఋణ భరణీయ శక్తి: సూచికలు, ధోరణులు**

| ఋణభరణీయ శక్తి సూచికలు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| ఋణ స్థిరీకరణ (పరిమాణ విస్తృతి + ప్రాథమిక లోటు) (₹ కోట్లలో) | 10,861 | 12,800 | 18,101 | 22,375 | **16,887** |
| ఋణాలు - జీఎస్‌డీపీ నిష్పత్తి | 0.26 | 0.25 | 0.24 | 0.22 | **0.23** |
| ఋణాలు కాని రాబడులు సరిపోవడం (వనరుల అంతరం) (₹ కోట్లలో) | (-) 3,710 | (-) 1,603 | 2,207 | (-) 3,598 | **(-)2,107** |
| ఋణాల ద్వారా సమీకరించుకున్న నిధుల నికర లభ్యత (₹ కోట్లలో) | 3,033 | 5,523 | 2,769 | 3,348 | **5,162** |
| ఋణాల ద్వారా సమీకరించుకున్న నిధుల నికర లభ్యత (ఋణాలలో శాతం) | 17.13 | 24.95 | 12.67 | 14.67 | **19.20** |
| ఋణ విమోచనం (అసలు + వడ్డీ)/ఋణాల రూపేణా వచ్చిన మొత్తం రాబడులు | 0.840 | 0.850 | 0.915 | 0.853 | **0.808** |
| వడ్డీ చెల్లింపుల భారం (ఐపీ/ఆర్ఆర్ నిష్పత్తి) | **0.13** | **0.14** | **0.12** | **0.11** | **0.11** |

*మూలం: ఆర్థిక పద్దులు*

21 పారిభాషిక పదకోశం చూడండి
22 పారిభాషిక పదకోశం చూడండి
23 పారిభాషిక పదకోశం చూడండి
24 పారిభాషిక పదకోశం చూడండి

గత ఐదేళ్ళుగా పరిమాణ విస్తృతి, ప్రాథమికలోటు రెంటినీ కలిపిన విలువ ధనాత్మకంగా ఉండడంవలన 2008-09 లో 26 శాతంగా ఉన్న ఋణం, జిఎస్‌డిపీల నిష్పత్తి 2012-13లో 23 శాతానికి తగ్గింది. ఈ ధోరణులు ఋణ స్థిరీకరణ వైపు పయనాన్ని సూచిస్తున్నాయి. మొత్తం ఐదేళ్ళకు గాను నాలుగేళ్ళలో వనరుల అంతరం ఋణాత్మకంగా ఉంది. పెరుగుతున్న ప్రాథమిక వ్యయం, వడ్డీ భారాన్ని భరించేందుకు పెరుగుతున్న ఋణేతర రాబడులు సరిపోకపోవడాన్ని ఇది సూచిస్తోంది. కాబట్టి, ఋణ స్థిరీకరణను కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం వనరుల సమీకరణను వేగవంతం చేసుకోవడమే కాకుండా, అనుత్పాదక వ్యయాన్ని తగ్గించుకోవలసి ఉంది. ఋణాల ద్వారా సమీకరించుకున్న నిధుల నికర లభ్యత గత ఐదేళ్ళ కాలంలో ప్రతి ఏటా ధనాత్మకంగానే ఉంది. ఋణాల ద్వారా సమీకరించుకున్న నిధులు పాత అప్పులను తీర్చేందుకే కాకుండా, ఇతర ప్రయోజనాలకు కూడా అందుబాటులో ఉండటాన్ని ఇది సూచిస్తుంది.


## 1.14 ద్రవ్య అసమతుల్యతలు

ఏదైనా ఒక నిర్దిష్ట కాలంలో రాష్ట్ర ప్రభుత్వపు మొత్తం ద్రవ్య అసమతుల్యతలు ఏ మేరకు ఉన్నాయనే విషయాన్ని రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు, ప్రాథమిక లోటు అనే మూడు కీలక ద్రవ్య పరామితులు తెలియజేస్తాయి. ప్రభుత్వ పద్దుల్లో లోటు అనేది రాబడులు, ఖర్చుల మధ్య అంతరాన్ని తెలియజేస్తుంది. ఈ లోటు స్వభావం ఆర్థిక నిర్వహణలో ప్రభుత్వ వివేచనను సూచిస్తుంది. అంతేకాకుండా, లోటును భర్తీ చేసిన విధానం, సమీకరించిన వనరులను వినియోగించిన వైనం ప్రభుత్వపు ఆర్థిక పరిపుష్టికి సంకేతాలు. 2012-13 ఆర్థిక సంవత్సరంలో ఈ లోటులను భర్తీ చేసిన తీరు, ధోరణి, స్వభావం, పరిమాణం, ఇంకా రెవెన్యూ, ద్రవ్యలోటుల విషయంలో ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం/నియమావళి కింద నిర్దేశించుకున్న లక్ష్యాలు, వాటి వాస్తవ స్థాయిల విశ్లేషణను ఈ విభాగంలో వివరించడం జరిగింది.

### 1.14.1 వివిధ లోటుల సరళి


2008-13 మధ్యగల ఐదేళ్ళ కాలంలో లోటు సూచికల సరళిని చార్టులు **1.13, 1.14** లో చూడవచ్చును.

**చార్టు 1.13 : లోటు సూచికల సరళి**




మూలం : ఆర్థిక పద్దులు

**చార్టు 1.14 : జీఎస్‌డీపీతో పోలిస్తే లోటు సూచికల సరళి**




మూలం : ఆర్థిక పద్దులు

2012-13 లో వరుసగా ఏడవ సంవత్సరం రెవెన్యూ మిగులు ఏర్పడింది. ప్రస్తుత సంవత్సరపు రెవెన్యూ మిగులు ₹ 1,128 కోట్లు. ఇది గత ఏడాది (₹ 3,138 కోట్లు) కంటే ₹ 2,010 కోట్లు తక్కువ. ద్రవ్యలోటు 2011-12 నాటి ₹ 15,401 కోట్ల (జీఎస్‌డీపీలో 2.27 శాతం) నుంచి 2012-13 లో ₹ 17,508 కోట్లకు పెరిగింది (జీఎస్‌డీపీలో 2.35 శాతం). 2011-12 లో ₹ 4,840 కోట్లుగా ఉన్న ప్రాథమిక లోటు ₹ 5,846 కోట్లకు పెరిగింది.

### 1.14.2 ద్రవ్యలోటులోని అంశాలు, వాటిని భర్తీ చేసిన విధానం

ద్రవ్యలోటులో విభజన, దానిని భర్తీ చేసిన తీరు పట్టిక **1.24** లో చూడవచ్చును.

**పట్టిక 1.24: ద్రవ్యలోటులోని అంశాలు - వాటిని భర్తీ చేసిన తీరు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | వివరాలు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | జమలు | చెల్లింపులు | నికరం |
| ఎ | **ద్రవ్యలోటు విభజన (1 నుండి 3 వరకు)** | **(-) 12,407** | **(-) 14,010** | **(-) 11,803** | **(-) 15,401** | **1,04,256** | **1,21,764** | **(-) 17,508** |
| | 1. రెవెన్యూ మిగులు | 1,004 | 1,230 | 2,462 | 3,138 | 1,03,830 | 1,02,702 | 1,128 |
| | 2. క్యాపిటల్ ఖర్చు | (-) 10,367 | (-) 13,793 | (-) 11,123 | (-) 13,722 | 0 | 15,149 | (-) 15,149 |
| | 3. నికర లోన్లు, అడ్వాన్సులు | (-) 3,044 | (-) 1,447 | (-) 3,142 | (-) 4,818 | 426 | 3,913 | (-) 3,487 |
| బి | **ద్రవ్య లోటును భర్తీ చేసిన తీరు** | | | | | | | |
| | **కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి తీసుకున్న నికర ఋణాలు** | **10,520** | **13,476** | **10,841** | **12,689** | **23,311** | **7,676** | **15,635** |
| | మార్కెట్ ఋణాలు* | 10,911 | 13,403 | 10,154 | 10,918 | 22,128 | 6,530 | 15,598 |
| | భారత ప్రభుత్వం నుండి లోన్లు | (-) 391 | 73 | 687 | 1,771 | 1,183 | 1,146 | 37 |
| | **నికర ప్రజా పద్దు** | **1,813** | **845** | **700** | **3,351** | **2,04,737** | **2,03,827** | **910** |
| | చిన్న మొత్తాల పొదుపు, భవిష్యనిధి, వగైరా | 570 | 961 | 1,603 | 1,220 | 3,580 | 2,390 | 1,190 |
| | రిజర్వు నిధులు | 271 | (-) 113 | 945 | 351 | 3,593 | 3,511 | 82 |
| | డిపాజిట్లు, అడ్వాన్సులు | (-) 1,812 | (-) 1,437 | 1,703 | 1,346 | 48,722 | 47,056 | 1,666 |
| | అనామతు, వివిధాలు | 4,405 | (-) 1 | (-) 2,200 | 337 | 1,30,803 | 1,32,150 | (-) 1,347 |
| | జమలు | (-) 1,621 | 1,435 | (-) 1,351 | 97 | 18,039 | 18,720 | -681 |
| సి | **కంటింజెన్సీ ఫండ్** | **(-) 6** | **7** | **(-) 1** | **1** | 0 | 2 | **-2** |
| డి | నగదు నిల్వ నుండి తీసిన నికర మొత్తం | 80 | (-) 318 | 263 | (-) 640 | 1,874 | 909 | **965** |

*మూలం : ఆర్థిక పద్దులు;* * ఇతర సంస్థలనుండి తెచ్చిన ఋణాలతో కలిపి

పై పట్టికని పరిశీలిస్తే ద్రవ్యలోటుకు (86.52 శాతం) ప్రధానంగా క్యాపిటల్ పరివ్యయం కారణమైందని తెలుస్తోంది. ద్రవ్యలోటులో 89.09 శాతం మార్కెట్ ఋణాలు భర్తీ చేశాయి. ప్రజా పద్దు 5.19 శాతం మాత్రమే సమకూర్చగా, మరొక 5.51 శాతం లోటును రిజర్వు బ్యాంకు నుంచి తమ నగదును తీసుకోవటం ద్వారా భర్తీ చేశారు.

వివిధ గడువులలో ప్రభుత్వం తీర్చవలసిన అప్పుల వివరాలు (మెచూరిటీ ప్రొఫైల్) పట్టిక **1.25** లో ఉన్నాయి.

**పట్టిక 1.25: గడువు వారీగా ఉన్న అప్పులు**

(₹ కోట్లలో)

| గడువు | మొత్తం | శాతం |
|---|---|---|
| 0 - 1 సంవత్సరం | 6,193 | 4.46 |
| 1 - 3 సంవత్సరాలు | 12,499 | 9.00 |
| 3 - 5 సంవత్సరాలు | 16,090 | 11.59 |
| 5 - 7 సంవత్సరాలు | 31,958 | 23.02 |
| 7 సంవత్సరాలు, ఆపైన | 72,083 | 51.93 |
| **మొత్తం** | **1,38,823** | **100.00** |

*మూలం: ఆర్థిక పద్దులు 2012-13*

గత ఐదేళ్ళలో, ఏ సంవత్సరంలోనూ ద్రవ్యమిగులు లేనందున తన వ్యయ బాధ్యతలు నెరవేర్చడానికి ప్రభుత్వం మరింతగా అప్పులు చేయక తప్పలేదు. ప్రభుత్వం 2008-09 నుండి 2012-13 వరకు గల ఐదేళ్ళ కాలంలో ₹ 73,817 కోట్ల మార్కెట్ ఋణాలు, ₹ 8,112 కోట్ల కేంద్ర ఋణాలు తెచ్చింది. వీటి వలన 2019-20 నుంచి చెల్లింపుల భారం బాగా పెరగవచ్చు.

2013 మార్చి 31 నాటికి ఉన్న బాకీల వివరాలు పరిశీలిస్తే 51.93 శాతం ఋణాలు ఏడు సంవత్సరాలు, అంతకు మించిన గడువులో ఉన్నాయి. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం తీర్చవలసిన ఋణాల మొత్తం 2016-18 లో ₹ 16,090 కోట్లు,

ఇంకా 2018-20 లో ₹ 31,958 కోట్లు ఉంటుంది. దీనివలన ఆ సంవత్సరాలలో ప్రభుత్వ బడ్జెట్ పై భారం పడుతుంది. ఈ బాకీలు తీర్చడానికి ప్రభుత్వం మరిన్ని అప్పులు చేయవలసి ఉంటుంది. కాబట్టి ఈ క్లిష్ట సమయంలోనే తీర్చవలసివచ్చే మరిన్ని అప్పులకు పాల్పడకుండా ఉండేందుకు సముచితమైన చెల్లింపుల వ్యూహాన్ని ప్రభుత్వం రూపొందించుకోవాల్సి ఉంది.

ఋణాల పరిమాణం పెరగటం, వడ్డీ రేట్లు కూడా పెరగటం వలన **పట్టిక 1.26** లో వివరించినట్లు మార్కెట్ ఋణాలపై వడ్డీ చెల్లింపులు రెవెన్యూ వసూళ్ళలో 3.46 శాతం నుంచి 6.20 శాతానికి పెరిగాయి.

**పట్టిక 1.26: రెవెన్యూ రాబడిలో శాతంగా వడ్డీ చెల్లింపులు**

| వివరాలు | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 |
|---|---|---|---|---|---|
| మార్కెట్ ఋణాల మీద వడ్డీ చెల్లింపులు (₹ కోట్లలో) | 2,505 | 3,397 | 4,287 | 5,219 | 6,433 |
| రెవెన్యూ రాబడిలో శాతం | 3.46 | 4.73 | 5.29 | 5.58 | 6.20 |

*మూలం: ఆర్థిక పద్దులు*

### 1.14.3 లోటు/మిగులు నాణ్యత

రెవెన్యూ లోటు, ద్రవ్య లోటుల నిష్పత్తి ప్రాథమిక లోటును ప్రాథమిక రెవెన్యూ లోటు[25], క్యాపిటల్ ఖర్చులు (లోన్లు, అడ్వాన్సులతో సహా)గా విభజన చేస్తే వచ్చే విలువలు రాష్ట్ర ఆర్థిక స్థితికి సంబంధించిన లోటు నాణ్యతను సూచిస్తాయి. ప్రాథమిక లోటును (**పట్టిక 1.27**) ప్రాథమిక రెవెన్యూ లోటు, క్యాపిటల్ పరివ్యయంగా చేసిన విభజన వలన రాష్ట్రం లోటును ఏ మేరకు ఆస్తుల సముపార్జన కోసం వినియోగించుకున్నదీ తెలుస్తుంది. ఇది వరకే చెప్పినట్లు, గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్రంలో రెవెన్యూ లోటు లేదు.

**పట్టిక 1.27: ప్రాథమిక లోటు/మిగులు - అందులోని అంశాలు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | ప్రాథమిక రెవెన్యూ మిగులు | క్యాపిటల్ పరివ్యయం | లోన్లు, అడ్వాన్సులు | ప్రాథమిక లోటు (-)/ మిగులు (+) | ప్రాథమిక రెవెన్యూ మిగులు/ క్యాపిటల్ పరివ్యయం(%) |
|---|---|---|---|---|---|
| **2008-09** | 9,431 | 10,367 | 3,414 | (-)4,350 | 90.97 |
| **2009-10** | 10,287 | 13,793 | 1,590 | (-)5,096 | 74.58 |
| **2010-11** | 12,310 | 11,123 | 3,315 | (-)2,128 | 110.67 |
| **2011-12** | 13,865 | 13,722 | 4,983 | (-)4,840 | 101.04 |
| **2012-13** | **13,216** | **15,149** | **3,913** | **(-)5,846** | **86.65** |

*మూలం : ఆర్థిక పద్దులు*

రాష్ట్రం 2008-13 సంవత్సరాలలో ప్రాథమిక రెవెన్యూ మిగులును సాధించింది. ఇది ఏటికేడాది క్రమంగా పెరుగుతున్నది. ఈ మిగులును క్యాపిటల్ పరివ్యయం అవసరాలకు వాడుతున్నారు. **పట్టిక 1.27** ను పరిశీలిస్తే ప్రాథమిక రెవెన్యూ మిగులు క్యాపిటల్ పరివ్యయంలోని చాలా భాగాన్ని తీర్చటమే కాక ఈ ఐదేళ్ళ కాలంలోని రెండు సంవత్సరాలలో ఇంకా మిగిలింది కూడా. మరో మాటలో చెప్పాలంటే, రాష్ట్ర ఋణేతర రాబడులు (2012-13 లో ₹ 1,04,256 కోట్లు) ప్రాథమిక రెవెన్యూ ఖర్చులకు సరిపడా ఉండడమే కాకుండా మొత్తం క్యాపిటల్ ఖర్చు లేదా అందులోని కొంత భాగానికి కూడా సరిపోతున్నాయి. ఐతే, 2008-13 మధ్యగల ఐదేళ్ళ కాలంలోని ప్రతి ఏటా ఋణేతర రాబడుల లోని మిగుళ్ళు మొత్తం ప్రాథమిక వ్యయం, లోన్లు, అడ్వాన్సులకు చాలినంతగా లేవు. ఇదే ప్రాథమిక లోటుకు దారి తీసింది.

---

[25] పారిభాషిక పదకోశం చూడండి

## 1.15 సారాంశం

*ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టాన్ని తీసుకొచ్చిన తరువాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆర్థిక సంస్కరణల లక్ష్యాలను సాధిస్తూనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 2012-13 లో వరుసగా ఏడవ సంవత్సరం రెవెన్యూ మిగులును సాధించింది. ద్రవ్యలోటు ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం నిర్దేశించిన పరిమితికి లోపలే ఉంది. కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచీ ప్రభుత్వం జమ చేయవలసిన మొత్తాలను (ఉద్యోగుల వాటా కూడా) ఇంత వరకూ లెక్క కట్ట లేదు. ఎన్ఎస్‌డీఎల్/ ట్రస్టీ బ్యాంకుకు బదిలీ చేయకుండా ఫండ్ లోనే ఉంచిన మొత్తాల మీద చెల్లించాల్సిన వడ్డీని కూడా అంచనా వేయలేదు, లెక్క చూపలేదు.*

*2012-13 సంవత్సరానికి ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం నిర్దేశించిన పరిమితి ప్రకారం, మొత్తం ద్రవ్య బాధ్యతలు జీఎస్‌డీపీలో 28.90 శాతానికి మించకూడదు. ప్రభుత్వం తన ద్రవ్య బాధ్యతలను జీఎస్‌డీపీలో 25.69 శాతానికి తగ్గించింది.*

*ఈ ఏడాది రెవెన్యూ రాబడులు నిరుటికంటే 10.98 శాతం పైగా పెరిగాయి. రాష్ట్ర సొంత పన్నులు, పన్నులు కాని ఇతర రాబడులు పెరగడం వలన ఈ వృద్ధి సాధ్యపడింది. ప్రణాళికేతర గ్రాంట్ల కింద (₹ 2,715 కోట్లు) కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సహాయక గ్రాంట్లు నిరుటి కంటే ఈ సంవత్సరం ₹ 3,140 కోట్లు తగ్గాయి. విశేషించి, స్థానిక సంస్థలకు రావలసిన గ్రాంట్లు రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత షరతులు పాటించకపోవటం వలన రాలేదు. క్యాపిటల్ ఖర్చు ఇంచుమించు 10.40 శాతం పెరిగింది. మొత్తం ఖర్చులో క్యాపిటల్ ఖర్చు నిష్పత్తి 12.44 శాతం ఉంది. నీటిపారుదల, రోడ్ల విభాగాలలో నిర్మాణ పనులు, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కాలేదు. ఫలితంగా, ఆశించిన ప్రయోజనాలు ఒనగూరకపోగా, వీటికి సంబంధించిన ఖర్చు భారీగా పెరిగింది. అంతేకాకుండా, 2012-13 లో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వ్యయానికి తగిన ప్రాధాన్యతనిచ్చినప్పటికీ, కేటాయించిన నిధులను ఆశించిన ప్రయోజనానికి పూర్తిగా విడుదల అయ్యేలా చూడలేదు.*

*కంపెనీలు, చట్టబద్ధమైన కార్పోరేషన్లలో పెట్టిన పెట్టుబడులపై ప్రతిఫలం ఇప్పటికీ స్వల్పంగానే ఉంది. ప్రభుత్వం చెల్లించిన వడ్డీ రేటు 7.60 శాతం కాగా ప్రభుత్వ పెట్టుబడులపై 2008-13లో వచ్చిన ప్రతిఫలం రేటు 0.65 శాతానికి పడిపోయింది. ఈ కంపెనీలు, కార్పోరేషన్లకు సంబంధించి వార్షిక పద్దులు చాలావాటికి ఖరారుకాలేదు. పద్నాలుగు సంస్థలకు సంబంధించి, పద్దులు ఖరారైన సంవత్సరంవరకూ పేరుకుపోయిన నష్టాల మొత్తం ₹ 5,970 కోట్లు. ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ ₹ 3,617 కోట్ల నష్టంతోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ₹ 1,984 కోట్ల నష్టంతోనూ ఈ జాబితాలో ముందున్నాయి.*

*ఇచ్చిన ఋణాల మొత్తం (₹ 3,913 కోట్లు), వసూలు చేసిన ఋణాల మొత్తం (₹ 426 కోట్లు) మధ్య అంతరం వలన వసూళ్ళ స్థాయి అత్యల్పంగా ఉంది. గత సంవత్సరం కంటే ఇది స్వల్పంగానే మెరుగుపడింది. అంతేకాకుండా, అలా ఋణాలు పొందిన వివిధ సంస్థల నుంచి ₹ 12,148 కోట్ల ఋణ మొత్తానికి సంబంధించి ఇప్పటికీ ధృవీకరణలు రాలేదు.*

## 1.16 సిఫార్సులు

1. *ప్రభుత్వం తన ద్రవ్య సూచీలను ప్రభావితం చేసే అంశాలపై దృష్టిసారించి, వివిధ లావాదేవీలకు తగిన పద్దుల విధానం ఉండే విధంగా శ్రద్ధ వహించాలి. పింఛను చెల్లింపుల కోసం చేస్తున్న బడ్జెట్ కేటాయింపులను సమీక్షించుకొని, ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టంలో చెప్పినట్లు యాక్చురియల్ ప్రాతిపదికన లెక్కకట్టి తగిన మొత్తాలను కేటాయించాలి. కాంట్రిబ్యూటరీ పింఛను విధానంలో ఉద్యోగుల జీతాల నుంచి వసూలు చేసిన వాటి వివరాలను సంబంధిత డీడీఓల నుంచి సత్వరం తెప్పించుకొని ప్రభుత్వం తాను జత చేయవలసిన మొత్తాలను, ఫండ్ మేనేజర్‌కు నిధులను బదిలీ చేయటంలోని జాప్యం వలన చెల్లించాల్సిన వడ్డీలను లెక్కకట్టాలి.*

2. *చాలా సంవత్సరాలుగా పూర్తి కావలసిన ప్రాజెక్టులను ప్రత్యేకించి సాగునీటి ప్రాజెక్టులను ఒక నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి, లక్షిత వర్గాలకు ఆశించిన ప్రయోజనం ఒనగూర్చే విధంగా ప్రభుత్వం తగు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. క్యాపిటల్ వ్యయం అవసరమయ్యే అంశాలు, ముఖ్యంగా, సామాజిక-ఆర్థిక రంగాలలో ప్రాథమ్యాలను ప్రభుత్వం గుర్తించాలి.*

3. వివిధ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వ శాఖలు గ్రాంటులను వినియోగించుకోవటం మీద తగు అజమాయిషీ పెట్టటమే కాకుండా, వినియోగ ధృవపత్రాలను సమర్పించే విధానం గాడినపెట్టి కేంద్రం నుంచి రావలసిన గ్రాంట్లకు అర్హత పొందడం ద్వారా రాష్ట్ర ప్రయోజనాలను ఇనుమడింపజేయాలి. ఈ నిధులను సాధించుకునేందుకు నిర్దేశించిన నిబంధనలను సకాలంలో పాటించే విధంగా దృష్టి పెట్టాలి.

4. ప్రభుత్వం వివిధ సంస్థలకు ఇచ్చిన ఋణాల వివరాలను పర్యవేక్షించేందుకూ, తనకు రావలసిన బకాయిల మొత్తాలకు ఆ సంస్థల నుంచి దృఢీకరణలు పొందేందుకూ, అసలు - వడ్డీలను నిర్ణీత గడువులో వసూలు చేసుకునేందుకూ తగు వ్యవస్థను నెలకొల్పుకోవాలి.